## రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు **కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు** జిల్లా నందు **జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల** రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : **9963361675**



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 267 | కర్నూలు | శనివారం, 10 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన **గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి** జిల్లాల నందు **బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు** మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : **9963361675**


# పీవీకి.. భారతరత్న






## అత్యున్నత పురస్కారానికి తొలి తెలుగు బిడ్డ

### ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడిగా నర్సింహారావు

### సీఎంగా, ప్రధానిగా సేవలందించిన వంగర బిడ్డ

### మాజీ ప్రధాని చరణ్ సింగ్ కు, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ కు కూడా..

### ట్విట్టర్ వేదికగా ప్రకటించిన ప్రధాని నరేంద్రమోదీ





**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 09 (శ్రీచక్ర):**

మాజీ ప్రధాన మంత్రి, దివంగత పీవీ నరసింహారావు కు అత్యున్నత భారతరత్న పురస్కారం లభించింది. తెలుగు రాష్ట్రాల నుంచి మొదటిసారి అవార్డు దక్కించుకున్న వ్యక్తిగా పీవీ నిలిచారు. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగరలో జన్మించిన పీవీ నర్సింహారావు 1957 లో మంథని నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికవడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి పదవీ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఇదే నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. 1962 లో మొదటిసారి మంత్రి అయ్యాడు. 1962 నుంచి 1964వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రి గాను, 1964 నుంచి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశా రు. 1991లో రాజీవ్ గాంధీ మరణా నంతరం పీవీ నరసింహారావు ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నంద్యాల నుంచి ఎంపీగా పోటీ చేసి ఎంపీగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. ప్రముఖ పండితుడు, బహుభాషా కోవిదుడిగా, రాజనీతిజ్ఞుడిగా ► (మిగతా 2వ పేజీలో..)



## అనూహ్యంగా పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్

- రేపటి ఎన్నికల్లో కమ్యూనిస్టులు కూడా తోడు
- బహుముఖ పోటీ దిశగా ఏపి రాజకీయాలు



2

## సిలిండర్లలో గంజాయి

- ఆంధ్రా నుంచి ఆగ్రాకు సప్లై
- అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకున్న మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు
- 65 కేజీల గంజాయి స్వాధీనం
- ఇది దేశంలోనే మొట్టమొదటిది..

**మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 09 (శ్రీచక్ర) :**

సిలిండర్లలో గంజాయి సప్లై చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పేట్ బషీరాబాద్ లోని డీసీపీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీసీపీ నిఖిత పంథ్ వివరాలు వెల్లడించారు. 'ఆంధ్రప్రదేశ్ నుంచి ఉత్తరప్రదేశ్ ఆగ్రాకు కార్లలో ఎలాంటి అనుమానం రాకుండా గ్యాస్ సిలిండర్లలో గంజాయి నింపి తీసుకెళ్తున్నారు. మేడ్చల్ జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా పట్టుబడ్డారు. నలుగురు నిందితులు అభిషేక్ తోమర్, అరవింద్



చౌదరి, ఆశిష్ కుశ్వాన్, ఆకాష్ సోలంకిని అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గరి నుంచి 65 కేజీల గంజాయి, రెండు కార్లు, ఆరు సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నా రు. వాటి విలువ రూ. 40 లక్షలు ఉంటుంది. నిందితుల్లో అభిషేక్ తోమర్ మర్డర్ కేసులో ఉత్తర ప్రదేశ్ జైల్లో ఖైదీ' అని డీసీపీ నిఖిత పంథ్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. (ప్రత్యేక) వింత పద్దతిలో సిలిండర్లలో గంజాయిని తరలిస్తూ నిందితులు పట్టుబడం దేశంలోనే ఇది మొట్ట మొదటిది.

## లోకేశ్ యాత్రతో కేడర్‌లో ఉత్సాహం

- 11నుంచి శంఖారావం యాతరకు శ్రీకారం

**అమరావతి,ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

టిడిపి పధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 11వ తేదీ నుంచి 'శంఖారావం' పేరుతో మరో యాత్ర నిర్వహించనున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో యాత్ర సాగనుందని తెలిపారు. లోకేశ్ యాత్రతో టిడిపికి మంచి బలం రానుందన్నారు. కార్యకర్తల్లో జోష్ నింపుతుందని అన్నారు. వైఎస్ జగన్ కుట్రలు, కుతంత్రాల వల్ల చంద్రబాబు జైలుకు వెళ్లడంతో లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అనుకున్న విధంగా ముందుకుసాగలేదని, కొన్ని నియోజకవర్గాల్లో కొనసాగించలేక పోయారని చెప్పారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న లోకేష్ శంఖారావం యాత్ర 11 రోజుల పాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగుతుందన్నారు. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమంలో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగడతారని చెప్పారు. అదే సమయంలో వివిధ వర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్, టిడి జనార్ధన్, నిమ్మల కిట్టప్ప పాల్గొన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం చలో విజయవాడ చేపట్టిన ఆశా వర్కర్లపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం జగన్ నియంతృత్వ పాలనకు పరాకాష్ట అని, ఈ చర్యను ఖండిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. ఐదేళ్లుగా ఆశాలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న జగన్ వారి సమస్యలను పరిష్కరించక పోవడం దుర్మార్గం కాదా అని గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నిం చారు. బాధితుల పక్షాన నిలబడాల్సిన పోలీసులు అధికార వైసిపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆశాలకు రూ.10 వేలు వేతనం ఇస్తానని ముఖ్యమంత్రిగా మొదటి సంతకం చేసిన జగన్ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




## శ్రీచక్ర కావలెను శ్రీచక్ర

శ్రీచక్ర తెలుగు దినపత్రిక నందు విజయవాడ ఆఫీస్‌లో పనిచేసేందుకు..

**అకౌంటెంట్ జీతం : రూ. 12000-15000,**

**అర్హత : డిగ్రీ బీకాం, మార్కెటింగ్ అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లు :**

**రూ.12000-20000 అర్హత : డిగ్రీ మరియు ఎంబీఏ**

(అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును)

స్టేట్ బ్యూరో **9963361675**

# పీవీకి భారతరత్న

▶ (మొదటి పేజీ తరువాయి)

వివిధ హోదాల్లో దేశానికి పీవీ విస్తృత సేవలు అందించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా, కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యు డిగా, శాసన సభ్యుడిగా ఆయన చేసిన పనులు గుర్తుండిపోతాయి. దేశాన్నిఆర్థికంగా అభివృద్ధి చేయడంలో ఆయన దూరదృష్టి, నాయకత్వం కీలకపాత్ర పోషించింది, దేశ శ్రేయస్సు, అభి వృద్ధికి బలమైన పునాది వేసింది. సాంస్కృతిక మేధో వారసత్వాన్ని సుసంపన్నం చేసిన నాయకుడిగా ఆయన నిలిచారు.

**హరిత విప్లవానికి బాటలు వేసిన స్వామినాథన్**

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ కూ అత్యున్నత భారతరత్న పురస్కారానికి ఎంపికయ్యారు. మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో 7 ఆగస్టు 1925న జన్మించిన స్వామినాథన్ దేశానికి ఆహార కొరత లేకుండా అధునాతన సాగు పద్ధతులకు తెరలేపారు.

**రైతుల స్వరం చరణ్ సింగ్**

భారతరత్నకు ఎంపికైన చరణ్ సింగ్ తన జీవితాన్ని మొత్తం రైతుల హక్కులు, సంక్షేమం కోసం అంకితం చేశారు. ఉత్తర్ ప్రదేశ్ సీఎంగా, కేంద్ర హోం మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన దేశ అభివృద్ధి కోసం పనిచేశారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా నిలబడ్డారు.

## ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్



**పెద్దపల్లి, ఫిబ్రవరి 9(శ్రీచక్ర) :**

సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ ఛైర్మెన్ డా. జి. హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర ఛైర్మెన్ డా. నోముల సంపత్ గౌడ్ సమక్షంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు సామాజిక, న్యాయ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. మీకు ఎల్లవేళలా ప్రభుత్వం నుండి మా పూర్తి సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ హనుమ గౌడ్, తెలంగాణ స్టేట్ చైర్మన్ డాక్టర్ నోముల సంపత్ గౌడ్, తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ రాజేశ్వరి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఆకోజు నితీష్, హరీష్ గౌడ్, సందీప్, నరేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ నేతల ఆసక్తి

**ఖమ్మం,ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

లోక్‌సభ ఎన్నికలకు మరో రెండు నెలల సమయం ఉంది. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు రానున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో సీట్లు ఆశిస్తున్న నేతలు మెల్లగా తమ స్థానాలను పదిలపర్చుకునే ఎత్తుల్లో ఉన్నారు. ప్రధానంగా ఖమ్మం సీటు కోసం పలువురు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో మాజీకేంద్రమంత్రి రేణుకా చౌదరి మరోమారు పోటీకి ఆసక్తి చూపిస్తున్నారు. ఖమ్మంలో పాగా వేయాలని బిఆర్ఎస్ కూడా ఉత్సాహంగా ఉంది. ఇక్కడ పోటీకి కమలం పార్టీ కూడా రంగం సిద్దం చేసుకుంటోంది. ఈ క్రమంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బహుముఖ పోటీకి అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎంపి నామా నాగేశ్వర రావు, బిజెపి నుంచి పొంగులేటి సుధాకర్ రెడ్డి, పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది ఈ క్రమంలో గతంలో ఎప్పుడు లేనంతగా ఖమ్మంలో రాజకీయ వేడి పుడుతోంది. అలాగే కమ్యూనిస్టులు కూడా మళ్లీ రంగంలోకి రావడంతో పొత్తులో భగంగా వారు కూడా సీటును డిమాండ్ చేసే పరిస్థితి ఉంది. అసెంబ్లీ ఫలితాలను విశ్లేషించుకుంటే కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లోక్‌సభ స్థానాలు దక్కుతాయన్న ఆశలు పెరిగాయి. అయితే ఓడిన ప్రముఖులే పోటీలో ముందుంటున్నారు. దీంతో ఇంతకాలం పోటీ చేయాలని భావిస్తున్న తదుపరి లీడర్లు ఇప్పుడు వీరి నిర్ణయంపై మండిపడుతున్నారు. గత ఫలితాలతో కాంగ్రెస్ బలంఆ ఉందని తేలింది. బిఆర్ఎస్ నుంచి పోటీ నామమాత్రం కావడంతో కాంగ్రెస్‌లో గెలుస్తామన్న ధీమాతో పావులు కదుపుతున్నారు. ఇకపోతే ఖమ్మం లోక్‌సభ స్థానానికి బాగా పోటీ ఉంది. ఇక్కడ రేణుకాచౌదరి మళ్లీ బరిలోకి దిగాలని చూస్తున్నారు. అధిష్టానం వద్ద ఆమెకున్న పలుకుబడి, సామాజికవర్గ సమీకరణాల నేపథ్యంలో ఆమె పోటీకి సై అంటున్నారు. ఖమ్మం లోక్‌సభ సీటుకు ఈసారి గట్టి పోటీ ఉంది. కాంగ్రెస్ అత్యధిక స్థానాలు దక్కించుకున్న పూర్వపు ఖమ్మం జిల్లా టికెట్‌పై కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, మరికొందరు నేతలు దృష్టి సారించారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి కూడా ఖమ్మంపై పట్టుదలగా ఉన్నారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సర్వేల ద్వారా బలమైన అభ్యర్థులను గుర్తించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో కూడా ఆచితూచి వ్యవహరించబోతున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ నేతలు కొందరు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే రేణుకా చౌదరి ఇటీవల కొంత క్రియాశీలకంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. బలమైన అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాలని కాంగ్రెస్ కూడా పట్టుదలతో ఉంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దింపే లక్ష్యంతో పార్టీ కూడా మొగ్గ చూపుతున్నట్లు సమాచారం. మొత్తంగా భట్టి విక్రమార్క సతీమణి కూడా బరిలోకి వచ్చారు.

## సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం

**ఆదిలాబాద్,ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లలో సేంద్రియ ఎరువు తయారు చేసి విక్రయిస్తే పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని పంచాయితీ అధికారులు పేర్కొన్నారు. సేకరించిన చెత్త నుంచి ఎరువుల తయారీకి కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో గ్రామాల్లో సేంద్రియ ఎరువుల తయారీ ఓ ఉద్యమంలా చేపట్టాలన్నారు. గ్రామాల్లో చెత్తను ఉపయోగించి తయారు చేయడంలో సర్పంచ్‌లు ముందుకు రావాలన్నారు. పంచాయతీ సిబ్బంది ప్రభుత్వ అధికారుల ఆదేశానుసారంగా సెగ్రిగేషన్ షెడ్‌లో తడి, పొడిచెత్తను వేర్వేరుగా సేకరిస్తూ సేంద్రియ ఎరువు తయారు చేసి విక్రయిస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. సేంద్రియ ఎరువును రైతులు వాడుకుంటే పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు.

## అనూహ్యంగా పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్

- రేపటి ఎన్నికల్లో కమ్యూనిస్టులు కూడా తోడు
- బహుముఖ పోటీ దిశగా ఎపి రాజకీయాలు

**అమరావతి,ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

విభజన తరవాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసిందన్న పాయింట్ మీదే కాంగ్రెస్ తన ప్రచారాన్ని ఉధృతం చేస్తోంది. షర్మిల కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టాక కాంగ్రెస్ అనూహ్యంగా పోటీలోకి దూసుకుని వచ్చింది. బిజెపిపట్ల వైయస్ఆర్‌సిపి, తెలుగుదేశం వైఖరి ఏమిటి అనేదాన్ని బట్టి ఆ పార్టీల పట్ల కమ్యూనిస్టుల వైఖరి ఉంటుంది. అదే సమయంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తుంటే రాజీ పడకుండా కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. దీంతో ఎపిలో రాజకీయాలు క్రమంగా మారుతున్నాయి. బిజెపి, టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తే కమ్యూనిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ప్రకటించరు. వారు ఖచ్చింతంగా కాంగ్రెస్‌తో కలిసి పోరాడుతారు. అలాగే వైసిపి కూడా ఒంటరి పోరుకు దిగుతోంది. అప్పుడు త్రిముఖ పోరు సాగనుంది. గత అనుభవ పాఠాల కారణంగా కమ్యూనిస్టులు టిడిపిని కూడా దూరం పెట్టనున్నాయి. నూతన ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను కూడగట్టాలని సిపియం నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ఇండియా కూటమిలో భాగంగా కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలసి పోవడం ఖాయం కానుంది. రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం కూడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడటంలో మోడీకి ఏమీ తీసిపోవటం లేదు. అదానీ, అంబానీల స్థావరంగా ఎపి మారింది. గంగవరం పోర్టు వాటాను అదానీపరం చేయటం తాజా ఉదాహరణ. కృష్ణపట్నం ఓడరేవు ఎప్పుడో వారి పరమై పోయింది. అలాగే మన రాష్ట్రానికి చెందిన పలు కార్పొరేట్ శక్తులు జాతీయ స్థాయికి ఎదిగాయి. వారికీ కార్మికోద్యమాల పొడగిట్టడం లేదు. ఈ విధానాలను వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని, ప్రతిష్టను దెబ్బ తీయడం ద్వారా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడే ప్రయత్నాల్లో అధికార వైసిపి ఉందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తూనే ఉన్నారు. పైకి ఏమి చెప్పినా అసలు రహస్యం అదే. ఉద్యోగులలో అసంతృప్తి లేదని, కమ్యూనిస్టులు ఇంకా ఎక్కడ ఉన్నారని చెప్తున్న వారే పనికట్టుకొని కమ్యూనిస్టులపై పథకం ప్రకారం దాడి చేస్తున్నారంటేనే వాస్తవమేమిటో అర్ధమవుతుంది. ఆర్థిక సంస్కరణలు ఊపుగా వున్న కాలంలో కమ్యూనిస్టులు బలహీనపడ్డారు. కాని ఇప్పుడు ఒకదాని వెంట ఒకటిగా ఆర్థిక సంక్షోభాలు పెట్టుబడిదారీ వర్గాన్ని చుట్టుముట్టాయి. అనేక దేశాల్లో ప్రజా ఉద్యమాలు పెరుగుతున్నాయి. పాలకులు మారిపోతున్నారు. కార్పొరేట్ శక్తులు ఈ ప్రమాదాన్ని గుర్తించి రాజకీయాలపై తమ పట్టును పెంచాయి. ఈ క్రమంలోనే మరోసారి కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారానికి తెరలేపారు. మారుతున్న పరిస్థితులను గుర్తించడానికి ఈ పార్టీలు నిరాకరిస్తున్నాయి. మొండిగా అధికారాన్ని కాపాడుకోవటానికి పెత్తందారీ, నిరంకుశ పోకడలు అనుసరిస్తున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి చేసిన ద్రోహం ప్రజలపై బలమైన ముద్ర వేసింది. తమ రాజకీయ ప్రాబల్యం కోసం మతోన్మాద ఎజెండాను రుద్దాలని శతవిధాల ప్రయత్నిస్తున్నారు. బిజెపి కేంద్ర నాయకులు సైతం దిగి దీనికి ఊతం ఇస్తున్నారు. గుడిని, గోపురాలను, రథాలను, కట్టడాలను వివాదం చేసి మత విద్వేషాలను పెంచాలని చూసారు. అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం వారికి లొంగిపోయి మతోన్మాద రాజకీయాలకు వంత పాడుతున్నాయి. బిజెపి మతోన్మాద ఎజెండాకు ప్రజా ఉద్యమాలు చెక్ పెడుతున్నాయి. బిజెపి విచ్ఛిన్న రాజకీయాలకు సవాలుగా నిలబడింది కమ్యూనిస్టులే. అందుకనే మతోన్మాద శక్తులకు కమ్యూనిస్టులంటే కడుపు మంట. అటు కార్పొరేట్ ప్రయోజనాలు, ఇటు మతోన్మాద బిజెపి ఒత్తిళ్ళ కమ్యూనిస్టులపై దాడికి ఉసిగొల్పుతున్నాయి. బిజెపి ద్రోహంపై ఒక్కసారి కూడా నోరు విప్పని జగన్ మోహన్ రెడ్డి పనిగట్టుకొని కమ్యూనిస్టులపై దాడికి దిగారు. నేరుగా కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తే ప్రజలు సహించరు కాబట్టి అప్రతిష్టపాలైన తెలుగుదేశంతో ముడిపెట్టి కమ్యూనిస్టుల ప్రతిష్టను మసకబార్చాలనే ప్రయత్నం వైయస్ఆర్‌సిపి చేస్తున్నది.రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి, తెలుగుదేశం పార్టీలు ఒకరి పొడ అంటే మరొకరికి గిట్టనట్లుగా కనిపిస్తుంటుంది. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానికి ధారాదత్తం చేస్తున్నది. సహకార చెక్కర, పాల సంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి రావటం లేదు. ప్రత్యేక హోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. ఎవ్వరు అధికారంలో ఉన్నా ఈ విధానాలపై పోరాటంలో కమ్యూనిస్టులు ముందున్నారు. వివిధ వర్గాలు, తరగతులు చేస్తున్న పోరాటాలకు అండగా ఉంటున్నారు. అదే కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు పోరాటాలు చేస్తుంటే వైయస్ఆర్‌సిపికి కంటగింపుగా వుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ అనూహ్యంగా దూసుకుని రావడంతో కమ్యూనిస్టులు కూడా రేపటి ఎన్నికల్లో కలసి పోరాడడం ఖాయం కానుంది.

## పోటాపోటీ పత్రాలతో ఎన్నికల వేడి!

ఎన్నికల ముందు ఎవరికి వారు తమ గళాన్ని వినిపిస్తున్నారు. అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ బ్లాక్ పేపర్ విడుదల చేయగా, కేంద్రం ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేసింది. ఇలా పరస్పర విమర్శలకు పెద్దపీట వేవారు. ఎన్నికల వేళ తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. అయితే ప్రజలు ఎవరేంటన్నది గుర్తిస్తారు.రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. నెహ్రూ మొదలు రాహుల్ వరకు విమర్శలు గుప్పించారు. అలాగే కాంగ్రెస్ పాలనాతీరును ఎండగట్టారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాన ప్రతిపక్షాన్ని దెబ్బతీయాలన్న తలంపుతో బిజెపి, గత పదేళ్ల బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్న సంకల్పంతో ప్రతిపక్షం గురువారం పార్లమెంటు వేదికగా రణానికి దిగాయి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో తాము సమర్థంగా పనిచేస్తున్నామని, గత యూపి హయాంలో జరిగిన దివాళాను సరిచేశామని నిర్మలాసీతారామన్ ప్రకటించారు. దశాబ్దం క్రితం నాటి యుపిఎ ప్రభుత్వంపై దాడి చేయడమే లక్ష్యంగా 59 పేజీల శ్వేతపత్రాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనికి కౌంటర్‌గా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ 'బ్లాక్ పేపర్' పేరుతో 54 పేజీల పత్రాన్నొకదానిని రాజ్యసభలో ప్రవేశపెట్టింది. మొత్తంగా పరస్పర విమర్శలు లక్ష్యంగా ఇరు పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాయని చెప్పాలి. పార్లమెంట్ వేదికగా ఇప్పుడు ఇదే ప్రధాన అంశంగా మారింది.దేశ ఆర్థిక స్థితిగతులపై లోక్‌సభ లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతూ, యుపిఎ పాలన పై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో మోడీ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థ దివ్యంగా వెలిగిపోయిందని వెల్లడించారు. స్థూల ఆర్థిక కొలబద్ద ప్రకారం చూసినా యుపిఎ కన్నా ఎన్డీయే ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ తీరు చాలా మెరుగ్గా వుందని ఆమె ఆ పత్రంలో సెలవిచ్చారు. యుపిఎ అవినీతి, ధరలు, చెడ్డ అప్పులు, విధానపరమైన అనిశ్చితితో భారత వ్యాపార వాతావరణాన్ని దెబ్బ తీసిందని ఆర్థికమంత్రి పేర్కొన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి ఆర్థిక వ్యవస్థ చాలా అధ్వాన్నంగా ఉందని అన్నారు. పబ్లిక్ ఫైనాన్స్, ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యం యుపిఏలో పెరిగిపోయిందని ఆమె ఆరోపించారు. ఎప్పటిలానే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాహుల్ గాంధీవరకు కాంగ్రెస్ నాయకుల పై మోడీ ప్రభుత్వం తన అక్కసునంతా ఈ శ్వేత పత్రులో వెళ్లగక్కింది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా బిజెపి ఇటీవల వరుస దాడులకు దిగుతోంది. దానికి కొనసాగింపుగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకొచ్చిన ఈ శ్వేత పత్రంలో గత ప్రభుత్వ అసమర్థను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. గత పదేళ్ళ కాలాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసిన్లైతే, గత ప్రభుత్వం వదిలిపెట్టిన సవాళ్ళన్నింటినీ విజయవంతంగా అధిగమించగలిగామని సంతృప్తికరంగా చెప్పగలుగుతామంటూ ఆ పత్రంలో ప్రభుత్వం పేర్కొంది. అయితే అంతటితో అగలేదు. అమృతకాలం ఇప్పడే ప్రారంభమైందని, 2047కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించా లన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇది కర్తవ్య కాలమని ఆమె తన పద గాంభీర్యాన్నంతటినీ ప్రదర్శించారు. అంతకుముందే కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బ్లాక్ పేపర్‌ను గురువారం రాజ్యసభలో ప్రవేశపెడుతూ పదేళ్ల నరేంద్ర మోడీ పాలన వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. బిజెపి హయాంలో అధిక ధరలు, అంతులేని నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆ పత్రంలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ తన వైఫల్యాలను దాచిపెట్టి ఎంతసేపు ప్రతిపక్షాలను ఆడిపోసుకుంటారు. ఈ

పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవాలను తెలియజే సేందుకు ఈ బ్లాక్ పేపర్ ప్రవేశ పెట్టామని ఖర్గే అన్నారు.మోడీ పదేళ్ల పాలనలో జిడిపి వృద్ధి రేటు ఇదివరకెన్నడూ లేని విధంగా 5 శాతానికి పడిపోయింది. ద్రవ్యోల్బణం రెండంకెలకు చేరుకుంది. దేశం చెల్లింపుల సంక్షోభాన్ని ఎదుర్కొం టోంది. బ్యాంకింగ్ వ్యవస్థ ఛిన్నా భిన్నమైంది. నిపుణులు దేశం విడిచి వెళ్లిపోతున్నారు. ఆర్థికమాంద్యం వెంటాడుతోందని పేర్కొన్నారు. 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోవడం, నోట్ల రద్దు, లోపభూయిష్ట జిఎస్‌టి వంటి ఆర్థిక విపత్తులు మోడీ సర్కార్ పుణ్యమేనని బ్లాక్ పేపర్ విమర్శించింది. ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల మిలియన్ల మంది రైతులు, రోజువారీ కూలీకార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించేందుకు నిరాకరించింది. ఇప్పుడు దేశంలో 'మొదానీ రాజ్' సాగుతోంది అని ఆ పత్రం ధ్వజమెత్తింది. ఆర్థిక నేరగాళ్లకు సురక్షితమైన స్వర్గధామాలను తొలగిస్తామని చెప్పిన మోడీ దానికి భిన్నంగా క్రోనీ క్యాపిటలిజాన్ని పెంచిపోషిస్తున్నారు. సామాజిక అన్యాయం కింద, గత దశాబ్దంలో 'మహిళలు, ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు, మైనారిటీలపై క్రూరమైన వివక్ష, అణచివేత' కొనసాగుతోంది. 'ద్వేషం, మత పరమైన సమీకరణలు , దేశ సామాజిక నిర్మాణ చట్రాన్ని నాశనం చేస్తున్నాయి. 'అగ్నిపథ్' పేరుతో సైన్యాన్ని ప్రభుత్వం అణగదొక్కిందని. ఇడి, సిబిఐ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులను వేధించే సాధనాలుగా మార్చేసింది. ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు, ఆర్‌బిఐ వంటి స్వతంత్రతపైనా దాడులకు దిగుతోందని బ్లాక్ పేపర్ విమర్శించింది. మొత్తంగా పోటాపోటీగా పత్రాలు విడుదల చేశారు. ఎవరికి వారు పరస్పర విమర్శలకు ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తంగా పార్లమెంట్ వేదికగా ఎన్నికల ప్రచారం మొదల య్యిందని చెప్పకనే చెప్పారు.

## మహా పర్వదినం.. చొల్లంగి అమావాస్య

**కాకినాడ,ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి నెలా క్రిష్ణ పక్షంలో చివరి రోజున అమావాస్య తిథి ప్రారంభమవుతుంది. ఏటా వచ్చే 12 అమావాస్య తిథులలో చొల్లంగి అమావాస్యకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ పవిత్రమైన రోజున జపం, దానం, పూజలు చేయడం, మౌనం వంటివి పాటిస్తారు. పుష్య కృష్ణ అమావాస్యను చొల్లంగి అమావాస్య అంటారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు దక్షిణంగా యానాం రోడ్డుమీద మూడు మైళ్ళ దూరాన 'చొల్లంగి' అనే గ్రామం ఉంది. గోదావరి ఏడు పాయలలో ఒకటైన 'తుల్యభాగ' ఇక్కడ సముద్రంలో కలుస్తుంది.గౌతముడు కొనితెచ్చిన గోదావరి జలాలను ఏడుగురు ఋషులు ఏడు పాయలుగా తీసుకొని పోయి ఏడు స్థలాలలో సంగిమించే విధంగా చేశారు. గౌతముడు స్వయంగా కొనిపోయిన శాఖ గౌతమి నామాంకితయై గోదావరి యగ్రము వద్ద మాసాని తిప్ప చోట సముద్రంలో కలుస్తున్నది. తుల్యుడు, ఆత్రేయుడు, భరద్వాజుడు, కౌశికుడు, జమదగ్ని, వసిష్ఠుడు ఆరుగురు ఋషులు కొనిపోయిన శాఖలు వారివారి పేర్లతో పరమగుతున్నాయి. తుల్యుడు కొనిపోయిన శాఖ చొల్లంగి చెంత, ఆత్రేయ శాఖ కోరంగి సమీపాన, భరద్వాజ భైరవపాలెం/తీర్థాల మొండి వద్ద, కౌశిక నత్తల నడక సమీపాన, జమదగ్ని కుండలేశ్వరం వద్ద,వశిష్ఠ అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తున్నాయి.కనుక ఏడు స్థలాలకు వెళ్ళి స్నానాలు ఆచరించి రావడాన్ని 'సప్త గోదావరుల సాగర సంగమ యాత్ర' లేదా 'సప్త సాగర యాత్ర' అంటారు. సంతానం, తదితర కోరికలు ఈడేరడానికి సప్తసాగర యాత్ర చేయడం సంప్రదాయ సిద్ధంగా వస్తున్నది. సప్త సాగర యాత్ర పుష్య బహుళ అమావాస్య నాడు చొల్లంగి స్నానంతో ప్రారంభం అవుతుంది.

# విద్యార్థులందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు, ఫిబ్రవరి 9(శ్రీచక్ర):**

విద్యార్థులందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సూచించారు. శుక్రవారం నగరంలోని ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అల్బెండజోల్ మాత్రల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1సం. నుండి 19 సం.ల లోపు చిన్నారులకు, విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందన్నారు. 1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల ఉన్న వారికి ఒక మాత్ర వేసుకోవాలన్నారు. నులిపురుగులు శరీరంలో ఉండడం వల్ల చదువులో ఏకాగ్రత లోపించడంతో పాటు శరీరంలో రక్తహీనత, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయన్నారు. విద్యార్థులు ఈ మాత్రలు తీసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. సదరు మాత్రలను అంగన్వాడీ కార్యకర్తలు, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ తరఫున అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూలు మరియు ఇంటర్మీడియేట్ కళాశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, స్కూల్లో లేకపోయినా పిల్లలందరికీ కూడా మాత్రలను వేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశం మొత్తంలో ఈ రోజు అల్బెండజోల్ మాత్రలను పిల్లలకు పంపిణీ జరుగుతుందని, ఒక వేళ ఈ రోజున మాత్రలు వేసుకోని పక్షంలో వారికి మళ్ళీ మాప్ అప్ కార్యక్రమం ద్వారా ఈనెల 16వ తేదీన అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందన్నారు. నులిపురుగుల నివారణకు గాను బహిరంగ ప్రదేశాలలో ఆడుకునేటప్పుడు పాదరక్షలు లేకుండా తిరగకూడదని, భోజనానికి ముందు, భోజనం తరువాత 20 సెకన్లు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, దీనితో చాలా వరకు నులిపురుగులు నివారణ తగ్గుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ మాత్రలను అందరికీ పంపిణీ చేయాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ రామ గిడ్డయ్య, ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి, డిఈఓ శామ్యూల్, ఆర్బిఎస్కె కో-ఆర్డినేటర్ డా.హేమలత, మెడికల్ ఆఫీసర్ మాధవి, డిప్యూటీ డెమో చంద్రశేఖర్, డిఐసి మేనేజర్ ఇర్ఫాన్ బాషా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, సిలిండర్లపై అదనపు రవాణా చార్జి వసూలు చేసే వారిపై చర్యలు

- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య





**కర్నూలు, ఫిబ్రవరి 9(శ్రీచక్ర):**

జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, సిలిండర్లపై అదనపు రవాణా చార్జి వసూలు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పౌరసరఫరాల శాఖ అధికారులతో మరియు జిల్లాలోని వివిధ ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లతో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసేటప్పుడు రవాణా చార్జి కింద అదనపు చార్జీలు వసూలు చేయరాదని అలా చేసేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు నిబంధనలకు వ్యతిరేకంగా లబ్ధిదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఇంటింటికి గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసే డెలివరీ బాయ్స్ పై ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు తమ గోదాము నుంచి ప్రతిరోజు పంపిణీ చేసే గ్యాస్ సిలిండర్లు వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో సక్రమంగా నమోదు చేయాలన్నారు.గ్యాస్ కంపెనీల వారి నామ్స్ ప్రకారం గ్యాస్ గోడౌన్ నుంచి ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న వినియోగదారులకు ఏలాంటి గ్యాస్ సిలిండర్ రవాణా రుసుము వసూలు చేయరాదని గోడౌన్ నుంచి 5 కిలోమీటర్లు దాటి15 కిలోమీటర్లు ఉన్నట్లయితే సిలిండర్ రవాణా చార్జి కింద 20 రూపాయలు. గోడౌన్ నుండి15 కిలోమీటర్లు దాటి 30 కిలోమీటర్లు వునట్లుఅయితే 30 రూపాయలు అదనపు చార్జీ ని బిల్లులోనే గ్యాస్ సిలిండర్ రవాణా చార్జి కింద చూపించాలన్నారు.ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ వారు వారి వారి కంపెనీల నుండి సాఫ్ట్వేర్ డౌన్లోడ్ చేసుకుని సిలిండర్ ఖరీదు, సిలిండర్ రవాణాకు సంబంధించిన రుసుమును బిల్లులోని వినియోగదారులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సాఫ్ట్వేర్ గురించి వివిధ కంపెనీల వారిచే ఏజెన్సీ వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కె వి ఎస్ ఎం ప్రసాద్, కర్నూలు సహాయ పౌర సరఫరాల అధికారి రామాంజనేయరెడ్డి, గూడూరు సీ ఎస్ డీ టీ నవీన్ ,ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లాలోని ఎల్పిజి గ్యాస్ కు సంబంధించిన ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల దృష్ట్యా ఎగ్జిబిషన్ నిర్వహించొద్దు..టిడిపి కార్పొరేటర్లు



**కర్నూలు, ఫిబ్రవరి 9(శ్రీచక్ర):**

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కర్నూలు నగరంలో ఎగ్జిబిషన్ను నిర్వహించొద్దని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గతంలో 2014 మరియు 2019 ఎన్నికల సమయంలో కూడా ఎగ్జిబిషన్ పెట్టలేదని కమిషనర్తో చెప్పినట్లు కార్పొరేటర్లు తెలిపారు. ఈ ఎన్నికల సంవత్సరంలో కూడా అదే పద్ధతి పాటించాలని కోరామన్నారు. మార్చి1 నుండి మే 31వరకు ఎగ్జిబిషన్ నిర్వహణకు చేపట్టబోయే టెండర్ ప్రక్రియను నిలిపివేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఎగ్జిబిషన్ నిర్వహించడం వల్ల అధికార పార్టీ నేతలు ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని కమిషనర్కు వివరించినట్లు కార్పొరేటర్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కురువ పరమేష్, కార్పొరేటర్లు జకియా అక్సారీ, విజయకుమారి, క్రైప పద్మలతా రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సుంకన్న, పామన్న, బొల్లెద్దుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి హరిహర సంకల్పాగ్ హరిహర క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

**కర్నూలు, ఫిబ్రవరి 9(శ్రీచక్ర):**



స్థానిక సంకల్ బాగ్ హరిహర క్షేత్రంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలు 10 వ తేది ఉదయం 10 గంటలకు ద్వజారోహణ కార్యక్రమంతో ప్రారంభం అవుతాయి అని కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ, కార్యదర్శి హెచ్ కె రాజశేఖర రావు తెలిపారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా రాజ్యసభ మాజీ సభ్యులు శ్రీ టీజీ వెంకటేష్ గారు వారి కుటుంబ సభ్యులు హాజరు అవుతారని తెలిపారు. 10వ తేది ద్వజారోహనం తో మొదలు అయి 20వ తేది చక్రాస్నానం తో ముగుస్తాయని, ప్రతిరోజు ఉదయం పంచామృత అభిషేకం, విశేష హోమాలు, సాయంత్రం వాహన సేవ వుంటాయని ఈ ఉత్సావాళ్ళో కర్నూలు హిందూ బంధువులు హాజరు అయి స్వామి కృపకు పాత్రులు కావలెనని కర్నూల్ నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కళ్ళే చంద్రశేఖర్ శర్మ , ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవ సంఘ రాష్ట్ర కోశాధికారి హెచ్ కె మనోహర రావు ఆహ్వానం పలికినారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం సభ్యులు రామ మనోహర్, సోమనాథమూర్తి, కొత్తపల్లి శ్రీనాథ్, విజయ సారథి, మామిళ్ళపల్లి రాజేష్, ఆలయ పూజారులు మరియు వాయిస్ సేన సేవాదళ్ మరియు మహిళా సభ్యులు పాల్గొనడం జరిగింది.

# దోమల నివారణకు హైపో ద్రావణంతో పిచికారి




**కల్లూరు, ఫిబ్రవరి 9(శ్రీచక్ర):**

కల్లూరు అర్బన్ వార్డ్ లలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జి గౌరు చరితరెడ్డి ఆధ్వర్యంలో దోమల దాడి నివారణకై హైపోద్రావణం పిచికారి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి , తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి అర్బన్ వార్డుల ఉపాధ్యక్షుడు పెద్ద బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

# గోవర్ధన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేదు

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాల్ గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి మంత్రాలయం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అంటూ ప్రచారం చేసుకోవడం సరికాదని ఐఎన్ టీయుసి జిల్లా కార్యదర్శి బొగ్గుల పరమేష్, మంత్రాలయం కో ఆర్డినేటర్ మల్లేష్, మండల అధ్యక్షులు ఆనందరాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం పెద్దకడబూరులో వారు మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని, ఈ విషయాన్ని డీసీసీ ప్రకటించిందని తెలిపారు. గోవర్ధన్ రెడ్డి ఏ రోజైన కాంగ్రెస్ పార్టీ జెండా గానీ, కాంగ్రెస్ పార్టీ కండువా గానీ, పార్టీ కోసం పని చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి మీరు ఏం చేశారని ఈ రోజు మంత్రాలయం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అంటూ చెప్పుకోవడం ఏమిటని ప్రశ్నించారు. మంత్రాలయం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అంటూ మీకేమైన అధిష్టానం నుంచి ఆర్డర్ కాపీ ఇచ్చారా అన్నారు. నియోజకవర్గ ప్రజలను మభ్య పెట్టడానికి తప్పుడు ప్రచారం చేస్తే పార్టీ అధిష్టానం నుంచి సరైన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్తీక్, చాంద్ పీరా తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15న కర్నూలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ

**కర్నూలు, ఫిబ్రవరి 9(శ్రీచక్ర):**




రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 15న కర్నూలుకు రానున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మిగనూరు శాసనసభ్యులు మరియు కర్నూలు మున్సిపల్ కమిషనర్. శుక్రవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, ఎస్పీ కృష్ణ కాంత్, ఎమ్మిగనూరు శాసనసభ్యులు చెన్న కేశవరెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ బళ్ళారి రోడ్డులోని కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ ప్రాంగణాన్ని మరియు పరిసరాలను ముఖ్యమంత్రి రాక సందర్భంగా పర్యవేక్షించారు. ఫిబ్రవరి నెల 15వ తారీఖున ఎమ్మిగనూరు శాసనసభ్యుల మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహమునకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హాజరు అవుతున్నందున, ఆ పర్యటనకు చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పర్యటనకు ఎమ్మిగనూరు శాసనసభ్యుల కుమారుడు జగన్మోహన్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ, కర్నూలు ఆర్డిఓ, విద్యుత్, ఆరోగ్య శాఖ, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పుల్లంపేట రెవెన్యూ కార్యాలయం పట్టపగలే చీకటిమయం

**రైల్వే కోడూర్, ఫిబ్రవరి9 (శ్రీచక్ర) :**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం స్థానిక మండల కేంద్రం పుల్లంపేట మండల తాసిల్దార్ ఆఫీస్ నందున కరెంటు కష్టాలు. తాసిల్దార్ ఆఫీస్ కి వచ్చినటువంటి రైతులకి అంతరాయం ప్రతిరోజు ఏదో ఒక పని పైన రైతులు తాసిల్దార్ ని సంప్రదించడానికి వస్తూనే ఉంటారు కానీ ఇక్కడ పుల్లంపేట మండలం తాసిల్దార్ ఆఫీస్ లో ఇన్వెర్టర్ గాని జనరేటర్ గాని లేకపోవడం వలన ఇక్కడ ఉన్నటువంటి రెవెన్యూ ఆఫీసులోని సిబ్బంది కూడా ఏ పని చేయలేకపోతున్నారు ఇప్పుడు చేయవలసిన పని అంతా కూడా కంప్యూటర్ లోనే కాబట్టి ఏ పని చేయలేకపోతున్నాం కనుక దయవుంచి ఇలాంటి ఇబ్బందులని మళ్లీ మళ్లీ ఎదుర్కోకుండా ఉండేందుకు ఉన్నత స్థాయి అధికారులు చొరవ తీసుకోవాలిత అని రైతులు స్థానికులు తెలుపుతున్నారు.



## జాతీయ రవాణా రోడ్డు భద్రత 35వ మాసోత్సవాలు సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన...డిటిసి శ్రీధర్





**కర్నూలు, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర):**

కర్నూల్ నగరంలోని జిల్లా గ్రంథాలయంలో రోడ్డు భద్రత 35 వ మాసోత్సవాలు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్ ఆధ్వర్యంలో కొనసాగాయి. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శాంతిరాం కంటి ఆసుపత్రి మరియు, మెడ్ కవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్, ఆర్టీవో రమేష్, డాక్టర్ జిశాన్ అహమ్మద్ మెడికల్ ఆఫీసర్, మదర్ తెరిసా ట్రస్ట్ ప్రెసిడెంట్ దవ్ మనీ, జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గంగాధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ ఈసీజీ మరియు గుండెకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు అనంతరం శాంతిరాం హాస్పిటల్ డాక్టర్లచే కళ్ళు పరీక్షలు నిర్వహించి వారికి మదర్ తెరిసా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కల్ల అద్దాలను జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, చేతుల మీదుగా బాధితులకు కళ్ళ అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ జాతీయ రహదారి రోడ్డు భద్రత 35 వ మాసోత్సవాలు భాగంగా ఈ ఉచిత వైద్య శిబిరంలో డ్రైవర్లు కళ్లను పరీక్షించుకొని ఉచిత కంటి అద్దాలను పొందాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదన్నారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. త్రిబుల్ డ్రైవింగ్ చేయకూడదన్నారు, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదన్నారు. నాలుచక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించి రోడ్డు నియమాలను పాటించి వాహనాలను నడపాలున్నారు. ఆటో డ్రైవర్లు ఆటోలో పరిమితికి మించి నడపరాదు, వాహనాదారులు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. అటు నడిపినచో వారికి ఆరు నెలలు జైలు శిక్ష ఉంటుందని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ అనంతరం కమిషనర్ శ్రీధర్ హెచ్చరించారు. ఆర్టీవో రమేష్ మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో డ్రైవర్లు కళ్లను పరిష్కరించుకొని ఉచిత కల్లా అద్దాలను పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహబూబ్ జైను, ఆప్తమాలజిస్ట్, డాక్టర్ జూపల్లి రేష్మ, జనరల్ మెడిసిన్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబుకిషోర్, ఆర్టిఏ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ అజీజ్ ఖాన్ జూనియర్ అసిస్టెంట్ రాజేష్, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ భాస్కర్, ఆఫీస్ సబార్డినేట్ భరత్,

# నులి పురుగు మాత్రల నివారణపై అవగాహన సదస్సు

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి9 (శ్రీచక్ర) :**

వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని నులిపురుగుల నివారణ కార్యక్రమ ప్రోగ్రాం ఆఫీసర్ శశిభూషణ్ తెలిపారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక వైవిఎస్ మున్సిపల్ బాలికల పాఠశాల నందు నులి పురుగుల గురించి అవగాహన కల్పించి, మాత్రలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులి పురుగులు రాకుండా వుండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, గోళ్ళను, శుభ్రమగా వుంచుకోవాలని, శుద్ధమైన నీటిని తాగాలని, బయట తిరిగేటపుడు చెప్పులు ధరించాలని, కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడిగి తినాలని, ఏదైనా తినేముందు మురియు తిన్న తరువాత, మరుగు దొడ్డి వెళ్లిన చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. నులి పురుగులు లక్షణాలు రక్త హీనత, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపు నొప్పి, బరువు తగ్గడం వుంటాయని వివరించారు. నివారణ కోసం సంవత్సరానికి రెండుసార్లు ఆల్బెండాజోల్ 400 ఎం జి మాత్రను పాఠశాల లేదా అంగనవాడీకేంద్రాలలో 1 నుండి 9 సంవత్సరముల పిల్లలందరికీ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివప్రసాద్ రెడ్డి, హిమబిందు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రణవోపాధ్యాయులు కాశీ ప్రసాద్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## పేదల పార్టీ తెలుగుదేశం పార్టీ

- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి9 (శ్రీచక్ర) :**

పేదలంటే జగన్ ప్రభుత్వానికి చిన్న చూపని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 63 వ రోజు ప్రొద్దుటూరు మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీలో (3 వ రోజు) మత్స్య కాలనీ,టీచర్స్ కాలనీ నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిఫెస్టోని ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగముని రెడ్డి, వార్డ్ మెంబర్ ఇస్మాయిల్ మాజీ ఎంపీటీసీలు పేట రమణ ఖదీర్ ద్వారకనాథ్ రెడ్డి నాగభూషణా చారి ఆసం మల్లిఖార్జున రెడ్డి మోహన్ రెడ్డి , వద్ది బాలుడు మార్తల గురివిరెడ్డి ద్వార్శల రాఘవ రెడ్డి అర్కటవేముల కృష్ణారెడ్డి శ్రీధర్ రెడ్డి గోపవరం లక్ష్మణ్ పాములేటి నర్సింహులు ఎరన్న ఆమీన్ బద్వేలి రవీంద్రారెడ్డి చెల్లుబోయిన రామకృష్ణ వద్దిరెడ్డి రామముని రెడ్డి చీమల రాజశేఖర్ రెడ్డి సుబ్బారెడ్డి సీతంపల్లె వర్రా చంద్రమోహన్ సిగినేని కొండారెడ్డి పిట్టి రాజేష్ జమడక శిఖామణి సుబ్బారెడ్డి పల్లేటి రాముడు దస్తగిరి రెడ్డి రిటైర్డ్ లెక్చరర్ జిసిపుల్లయ్య ప్రతాపరెడ్డి గుండ్లూరు రమణ పల్లా శంకర్ నారాయణ ద్వార్శల ఈశ్వర్ రెడ్డి శ్రీరామమూర్తి మార్తల సుధాకర్ రెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి నంద్యాల ప్రసాద్ రెడ్డి నంద్యాల హనుమంత్ రెడ్డి నంద్యాల భార్గవ్ రెడ్డి నంద్యాల ముకుంద్ రెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి చిన్నశెట్టి పల్లె నరసింహ రెడ్డి చంద్రమోహన్ రెడ్డి రిటైర్డ్ ఆర్మీ వెంకటయ్య నాగార్జున రాచమల్ల శ్రీను భగత్ సింగ్ కాలనీ శంకర్ ధనిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ద్వార్శల వెంకటరామరెడ్డి ప్రసాద్ ఆంజనేయులు తలారి పుల్లయ్య తలారి రమేష్ రమణా రెడ్డి కేశేపల్లి నాగరాజు కేశేపల్లి పరమేష్, టిఎన్ఎస్ఎఫ్ రాజేష్ మోష గూడామల్లి ఈశ్వరరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ శిలివేరు వెంకటసుబ్బయ్య పసుపుల గంగులయ్య ప్రతాప్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి నగర్ రామచంద్రా రెడ్డి కాచన శ్రీను వెంకటస్వామి నాగాముని రెడ్డి రామ్మూర్తి నాయుడు దొరసానిపల్లె విజయ భాస్కర్ రెడ్డి భోగాల గంగిరెడ్డి కాట్ రెడ్డి మోటూరు శ్రీనివాసులు దొడియం వెంకటసుబ్బారెడ్డి చౌటపల్లె కన్నయ్య బిబాబు మైనార్టీ నాయకులు మదార్,గఫార్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజు పాలెంలో ప్రారంభమైన బిజెపి పల్లెకు పోదాం కార్యక్రమం

- ప్రొద్దుటూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు




**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి9 (శ్రీచక్ర) :**

బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మొదలయ్యే పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా పార్టీ ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం మండలంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మండలంలోని టంగుటూరు, తొండలదిన్నె, రాజుపాలెం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు ఈ పథకాలకు అర్హుడని మధ్యలో ఎవరి ప్రమేయం లేకుండా ఆన్లైన్లోనే ఈ పథకాల కింద నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆరోగ్యం కోసం ఆయుష్మాన్ భవ కార్డుల జారీ, స్వయం ఉపాధి కోసం విశ్వకర్మ పథకాల కింద శిక్షణా మరియు రుణ సౌకర్యం, ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఉచిత రేషన్, కేజీ బియ్యం 29 రూపాయలకే భారత్ బియ్యం, ఇంకా గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల, పశుపోషణ కోసం అందిస్తున్న రుణ సహాయ గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు. బిజెపి చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమకు తెలియని ఎన్నో పథకాల గురించి నాయకులు ఇంటి వద్దకు వచ్చి వివరించారని ఆనందం వ్యక్తం చేశారు. తమ శక్తి సామర్థ్యాలను బట్టి తమకున్న నైపుణ్యాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల అధ్యక్షులు గోపు నరసింహులు, రూరల్ మండల అధ్యక్షులు సంజీవ, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు నరేంద్ర ,మండలంలోని పార్టీ నాయకులు మహిళా యోమోక్ష మైనార్టీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# మా నాయకురాలు వంతల రాజేశ్వరి నే..









- విలీన మండలాల్లో టిడిపి శ్రేణుల మాట
- రాజేశ్వరి కే ఎమ్మెల్యే సీటు కేటాయించాలి

**చింతూరు,ఫిబ్రవరి 8(శ్రీచక్ర):**

విలీన మండలాల్లో వంతల రాజేశ్వరి తెలియని ప్రజలు ఉండరు.విలీన మండలాలైనా చింతూరు,వర రామచంద్రపురం,కూనవరం, ఎటపాక మండలాల్లోని ప్రజలతో రాజేశ్వరి అంతగా మమైకం అయ్యారు.మా నాయకురాలు వంతల రాజేశ్వరినే అని,రంపచోడవరం టిడిపి ఎమ్మెల్యే టికెట్ ఆమెకే కేటాయించాలని విలీన మండలాల టిడిపి శ్రేణులు టిడిపి అధిష్టానాన్ని కోరినట్లు తెలుస్తుంది.రాజేశ్వరి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూనవరం,ఎటపాక,చింతూరు, వర రామచంద్రపురం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి రాజేశ్వరి విలీన ప్రజలలో ఒక గుర్తింపు తెచ్చుకన్నారు.2019లో టిడిపి తరపున రాజేశ్వరి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోవడం జరిగింది.అప్పటి నుండి నేటి వరకు విలీని మండలంలోని టిడిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా వంతల రాజేశ్వరి కృషి చేస్తుందని టిడిపి శ్రేణులు చెబుతున్నారు.టిడిపి నాయకులు,కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చిన నేనున్నానంటూ ముందుకు వచ్చి టీడీపీ శ్రేణులకు అండగా ఉంటు వస్తున్నారు.అధిష్టానం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విలీన మండలాల్లో రాజేశ్వరి చేపట్టి పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేశారని టిడిపి శ్రేణులు చెబుతున్నారు.అలాగే విలీన మండలాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై అధికారుల దృష్టికి తీసుకుని వెళు తూ వాటి పరిష్కారానికి తోడ్పాటు అందిస్తున్నారని టిడిపి శ్రేణులు అంటున్నారు.విలీన మండలాల్లో సంభవించిన వరదల కారణంగా ముంపు ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది.ఈ సమయంలో రాజేశ్వరి ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోని,బాధితులు ఎదుర్కొంటున్న సమస్యల పై అధికారులను ప్రశ్నించి వాటి పరిష్కారానికి రాజేశ్వరి ఎంతగానో కృషి చేశారని తెలుగుదేశం తమ్ముళ్లు చెబుతున్నారు.విలీన మండలాల్లోని ప్రజలలో టిడిపి సీనియర్ నాయకులు అయిన సీతంశెట్టి వెంకటేశ్వర్లు,చిన్న బాబు రమేష్,గొర్లె.సునీత లకు పెద్దగా మద్దతు లేదని తెలుస్తుంది.టిడిపి అధిష్టానం ఐ వి ఆర్ ఎస్ కాల్స్ సర్వే ద్వారా రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు కావాలంటూ చంద్రబాబు నాయుడు వాయిస్ తో కాల్స్ వస్తున్నాయని,కాల్స్ వచ్చిన వారు తప్పనిసరిగా వంతల రాజేశ్వరికి మద్దతు తెలపాలంటూ అరకు పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ రియాజ్ కోరడం జరిగింది.ఐ టి డి పి కన్వీనర్ సిద్దు రంపచోడవరం టిడిపి ఎమ్మెల్యేగా వంతల రాజేశ్వరి కే సీటు కేటాయించాలని కోరుతున్నారు.ఎమ్మెల్యేగా వంతల రాజేశ్వరికి సీటు కేటాయిస్తే విజయం తథ్యమని సిద్దు అంటున్నారు.విలీన మండలాల్లోని టిడిపి యువతలో సైతం రాజేశ్వరి కే మద్దతు పుష్కలంగా ఉన్నట్టు తెలుస్తుంది.ఐ వి ఆర్ ఎస్ కాల్స్ సర్వే ద్వారా టిడిపి అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటిస్తారా? లేకపోతే ప్రజల మద్దతు ఉన్న వంతల రాజేశ్వరి కి ఎమ్మెల్యే సీటు కేటాయిస్తారో ఎదురు చూడాల్సి ఉంది.



# చూపరులను ఆకట్టుకున్న మోడరన్ "ఫేర్ వెల్" స్వింగ్





**రామచంద్రపురం,ఫిబ్రవరి9 (శ్రీచక్ర) :**

చదువులోనే కాదు ఆటపాటల్లో కూడా మేమూ ముందే అంటూ మోడరన్ జి ఆర్ సి జూనియర్ కాలేజీ విద్యార్థులు ఫేర్ వెల్ పార్టీలో సాంస్కృతిక కార్యక్రమలు చూపరులను ఆకట్టుకున్నాయి .శుక్రవారం విజయ్ ఫంక్షన్ హాల్ లో స్వింగ్ పేరుతో జరిగిన ఫేర్ వెల్ పార్టీ లో మోడరన్ జూనియర్,సీనియర్ ఇంటర్ విద్యార్థులు ప్రదర్శించిన పలు కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసినపి.వీరన్న చౌదరి మాట్లాడుతూ మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు తనకు బాల్య స్నేహితుడని, చిన్నతనం నుండే విద్య పట్ల మక్కువ చూపించిన రావు విద్యావేత్తగా విద్యారంగంలో పేరు పొందటం ఆనందదాయకం అన్నారు.అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఇటువంటి కార్యక్రమాలు చక్కగా తోడ్పడతాయని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్. రాజేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక నైపుణ్యాలు వెలికితీయడానికి క్రమం తప్పకుండా ఈ కార్యక్రమలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి మోడరన్ ఘనత మరోసారి చాటాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## దెందులూరు సొసైటీ ముందు నిర్మిస్తున్న తారు రోడ్డు పనులు పరిశీలన



**దెందులూరు, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**

స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఎవరు వెయ్యని రోడ్లను సైతం తారు రోడ్లుగా వేస్తూ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత దెందులూరు నియోజకవర్గం లో ట్రైన్లు రోడ్ల నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని ఎమ్మెల్యే కొట్టారు అబ్బయ్య చౌదరి అన్నారు. శుక్రవారం నియోజవర్గంలోని దెందులూరు గ్రామంలో పదో వార్డును లోని సహకార సంఘం బ్యాంక్ ముందు నుండి కొత్తపల్లి వినోద్ కుమార్ ఇంటి వరకు దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని దెందులూరు సొసైటీ రోడ్డు ను దెందులురు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి జట్పీ నిధులు 70 లక్షల రూపాయలుతో మేర రోడ్డు వేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్వయంగా నాయకులతో కలిసి రోడ్ పనులను కొఠారు అబ్బయ్య చౌదరి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, వైఎస్ఆర్ సీపీ నేతలు సంపంగి వేణుగోపాల తిలక్, పోకల రాంబాబు, సకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడు కొలుసు గణపతి, కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం బోర్డు డైరెక్టర్ తొత్తడి వేద కుమారి కుమారి, పులిపాటి శ్యామలాదేవి, వైఎస్ఆర్సిపి నేతలు ఉన్నారు.

## దెందులూరు నియోజకవర్గం ఇంచార్జ్ డివిఆర్ కే చౌదరికి ఏపీపీసీసీ చీఫ్ షర్మిల అభినందన



**దెందులూరు ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**

ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దెందులూరు నియోజకవర్గం లో నిర్వహించిన బస్సు యాత్ర పెద్ద ఎత్తున విజయవంతం అవడంలో కీలకపాత్ర పోషించిన దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డివిఆర్ కే చౌదరిని వైఎస్ షర్మిల ప్రత్యేకంగా అభినందించారు. దెందులూరు నియోజకవర్గం లోని పోతునూరు గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బస్సుయాత్ర ఊహించిన విధంగా పెద్ద ఎత్తున సక్సెస్ కావడంతో దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డివిఆర్కే చౌదరికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యాయామ కళాశాలలో నులిపురుగుల మాత్రలు పంపిణీ



**దెందులూరు, ఫిబ్రవరి 09 (శ్రీచక్ర) :**

మండలంలోని గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో శుక్రవారం నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నతానియేల్ అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోపన్నపాలెం ఆరోగ్య సిబ్బంది సహకారంతో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు.


## గొల్లపాలెం పిహెచ్సి పరిధిలో నులుపురుగు నివారణ మాత్రలు పంపిణీ



**కాజులూరు,ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం పురస్కరించుకుని గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో నులుపురుగు నివారణమాత్రలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు శుక్రవారం పిహెచ్ సి పరిధిలో గల 41 పాఠశాలలు,33 అంగన్వాడీ కేంద్రాలు,రెండు జునియర్ కళాశాలల్లో 0నుండి 19 సంవత్సరాలు వయస్సు గల విద్యార్థినీవిద్యార్థులకు మొత్తం 4,వేల8 వందల 39,మంది పిల్లలకు గాను 3వేల 9వందల14 మంది పిల్లలకు (80%) ఆల్బండోజోలు మాత్రలు వేయడం జరిగిందని పిహెచ్ సి వైద్యాదికారిణి యన్. సౌజన్య తెలియజేసారు. ఈసందర్భంగా వైద్యాధికారిణి సౌజన్య మాట్లాడుతూ ఈమాత్రలు పిల్లు చే మింగించడం ద్వారా పిల్లల్లో రక్తహీనత నివారించవచ్చునని తెలిపారు. ఈమాత్రలు మింగని మిగిలిన పిల్లలకు ఈనెల 16 వ తేదీవరకూ అందజేయనన్నట్లు సౌజన్య తెలిపారు.ఈకార్యక్రమంలో గొల్లపాలెం పిహెచ్ సి డాక్టర్స్ ఎన్.సౌజన్య, సి.హెచ్ .వి.ఎల్ .శ్రేయ,నరాల రాజారావు,పిహెచ్ సి సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై ఓటర్లకు అవగాహన కల్పించాలి





- **సెక్టార్ అధికారులుతో రామచంద్రపురం ఆర్డీవో సుదాసాగర్**

**రామచంద్రపురం, ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ పై అవగాహన కల్పించాలని ఓటరు నమోదు అదికారి,రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి సుదాసాగర్ పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సుధాసాగర్ అధ్యక్షతన నియోజకవర్గంలో ఎ ఇ ఆర్ ఓ లు , సెక్టార్ అధికారులు , పోలీసు సెక్టార్ అధికారులతో సమావేశమం నిర్వహించారు. ఈసమావేశంలో సెక్టార్ అధికారులతో పలు అంశాలు చర్చించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస సదుపాయములు అయిన భవనము యొక్క భౌతిక స్థితి, అప్రోచ్ రోడ్డు, భవనము యొక్క ర్యాంప్ త్రాగు నీరు, విధ్యుత్, టాయిలెట్స్ తదితర సౌకర్యములపై చర్చించినారు. సదరు సౌకర్యము ఏమైనా లేని యెడల తక్షణమే నివేదిక ఇవ్వవలసినదిగా కోరారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఇ వి.ఎం) లపై ఓటర్లకు అవగాహన కల్పించవలసినదిగా సెక్టార్ అధికార్లకు తెలియజేసారు. నియోజక వర్గములో పోలింగ్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతములు ఏమైనా ఉన్నచో వాటిని గుర్తించి వెంటనే వాటిపై నివేదిక ఇవ్వవలని కోరారు. ఇవిఎం మిషన్లు పని చేయు విధానముపై సెక్టార్ అధికారులకు ట్రైనింగ్ ఇచ్చారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్ళే బస్సులకు రూట్స్ తనిఖీ చేయవలసినదిగా సమావేశంలోతెలిపారు. సెక్టార్ అధికారులు ఏ ఏ పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలో ముందుగనే నిర్ధారించి తెలియపరిచారు.అదేవిధంగా కార్యక్రమంలో పలు చూచనలను సైతం ఆర్డీవో ఈసందర్భంగా తెలియజేసారు.

## లబ్ధిదారులకు సియంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొఠారు



**దెందులూరు, ఫిబ్రవరి 09(శ్రీచక్ర) :**

అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందిన మండలంలోని శ్రీరామవరం గ్రామానికి చెందిన కమ్మ లక్ష్మీ జ్యోతికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన ఐదు లక్షల యాభై వేల రూపాయల చెక్కును కొండలరావుపాలెం క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి దెందులూరు మండలం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి నానితో కలిసి బాదితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతోమంది పేధవారికి వైద్య సేవలు అందించిన ఘనత అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఇప్పుడు జగనన్నే అని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు.

# పొగాకు పంటలో తగు జాగ్రత్తలు పాటించండి




**మర్రిపాడు, జనవరి10 (శ్రీచక్ర) :**

మర్రిపాడు మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డ్ అధికారులు మరియు పొగాకు కంపెనీ ప్రతినిధులతో కూడిన రైతు క్షేత్ర మిత్ర బృందం శుక్రవారం నాడు డీసీ పల్లి ,గండ్ల వీడు, గుండెమడకల, ఎర్రబెల్లి గ్రామంలో పొగాకు తోటలను మరియు బ్యారన్ క్యూరింగ్ ను పరిశీలించి రైతులకు తగిన సూచనలను అందించారు. పొగాకు తోటలో మల్లె ఎక్కువగా ఉందని దీనికి పూత వచ్చే ముందే ప్రతి రైతు మల్లెను భూమిలో నుండి తీసివేసి భూమిలో ఒక దగ్గర కాల్చి పూడ్చివేయాలని లేకపోతే ఈ మొక్క యొక్క విత్తనాలు 10 సంవత్సరాలు పాటు భూమిలో ఉండి మొలకెత్తి అవకాశం ఉందని, మల్లి ఎక్కువగా ఉన్న పొలాల్లో పంట మార్పిడి చేయవలెనని తెలియజేశారు. పొగాకు పంటలో సి టి ఆర్ ఐ సూచించిన మందులను, సూచించిన మోతాదు వరకే వాడాలని ఎక్కువగా వాడటం వలన పురుగుమందుల అవశేషాలు వచ్చి కంపెనీ కొనుగోలు చేయవని, ఆకురేల్చే అప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పక్వానికి వచ్చిన ఆకులు మాత్రమే రేల్చ వలనని బ్యారెన్ లో కర్రలు అధికంగా పెట్టవద్దని ప్రతి బ్యారన్ కు క్యూరోమీటర్ ఉపయోగించవలెనని, దీనివలన బ్యారెన్ అగ్ని ప్రమాదం నివారించవచ్చని, గ్రేడింగ్ చేసే సమయంలో తప్పనిసరిగా తార్పాలిన్ పట్టలు వాడవలెనని, దీని వలన పొగాకు లో వచ్చే అన్య పదార్థాలను నివారించవచ్చని తెలియజేశారు. 2023 -24 పంట కాలానికి పొగాకు పంట పండించుటకు ఆదర్శ గ్రామంగా తీసుకొనిన గండ్ల వీడు గ్రామంలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతులకు పొగాకు పంటపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి. రాజశేఖర్ మాట్లాడుతూ పొగాకు లేదా పొగాకు సూరను బయట అమ్మిన లేదా కొనిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరియు పొగాకు బోర్డు చట్ట ప్రకారం రైతులు పొగాకు నాటడం డిసెంబర్ లోపల పూర్తి చేయాలని, తరువాత వేస్తున్న రైతులు పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. జనవరి నుంచి వేస్తే పొగాకు నాణ్యత చాలా తగ్గుతుందని దానివలన పొగాకు మార్కెట్ పై ప్రభావం చూపుతుందని తెలియచేశారు. ఈ క్రమంలో పొగాకు బోర్డు ఎస్ జీవో . సిద్ధరాజు,ఐటిసి ప్రతినిధి దశరథ రామి రెడ్డి, జి.పి.ఐ ప్రతినిధి శ్రీనివాస రావు,పి. యస్.యస్.ప్రతినిధి రామాంజనేయులు, ఎ.ఒ.ఐ ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆఫీసర్ ఆదర్శ జగన్నాథ్ పొగాకు బోర్డు సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఏఎస్ పేట దర్గాలో భక్తుల తాకిడి..



**ఏఎస్ పేట, ఫిబ్రవరి9 (శ్రీచక్ర) :**

ఏఎస్ పేట దర్గాలో శుక్రవారం అమావాస్య కలిసి రావడంతో ఒకసారిగా భక్తుల తాకిడి పెరిగింది అమావాస్య సందర్భంగా భారీ ఎత్తున భక్తులు హజరత్ అమ్మవార్ల దర్గాను దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో పలు సౌకర్యాలను కల్పించారు భక్తులకు రెండు పూటలా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# మునిసిపల్ కార్మిక ఉద్యోగి ఆత్మహత్య

**శ్రీకాళహస్తి రూరల్, ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

తిరపతి: శ్రీకాళహస్తి మునిసిపల్ ఆఫీసులో సానిటరీ విభాగంలో పనిచేస్తున్న శీనయ్య 45 సం. స్వర్ణముఖి నదిలో శవమై తేలారు దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కు తరలించారు.



# బీసీలకు వైసిపి ప్రభుత్వం చేసిందేమీ లేదు

- **టీడీపీ బీసీలకు పుట్టినిల్లులాంటిది**
- **బీసీలకు సముచిత స్థానం కల్పించింది టీడీపీనే**
- **జయహొ బీసీ సదస్సులో టీడీపీ బీసీ నేతలు**

**రామచంద్రపురం, ఫిబ్రవరి9 (శ్రీచక్ర) :**



రాజకీయ చిత్రపటంలో బీసీ వర్గాలకు టీడీపీ పుట్టినిల్లు లాంటిదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యనమల కృష్ణుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు,కాకినాడ రూరల్ పరిశీలకులు కుడిపూడి సత్తిబాబు, రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహ కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా తదితరులు పేర్కొన్నారు. కరప మండలం యండమూరులో ఆ పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహ కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జయహొ బీసీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నేతలు మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు పాలన వరకు బీసీ వర్గాలకు పాలనలో, పదవుల్లో సముచిత గౌరవం ఇచ్చిన ఘనత టీడీపీకే దక్కిందని చెప్పారు. టీడీపీ ఆవిర్భావానికి ముందు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు రాజకీయ అధికారానికి దూరంగా ఉండేవారన్నారు. బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదని, సమాజానికి బ్యాక్ బోన క్లాసెస్ అని నినదించిన స్వర్గీయ ఎన్టీఆర్ అందుకు అనుగుణంగా రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించిన చంద్రబాబు నాయుడు రిజర్వేషన్లను 34 శాతానికి పెంచి అనేక మంది బీసీలను తిరుగులేని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దారన్నారు. అనేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి బాటలు వేశారన్నారు. జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రంలోని బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారన్నారు. కార్పొరేషన్లు ఫుల్, నిధులు నిల్ కావడంతో గడిచిన నాలుగున్నరేళ్ల పాలనలో బీసీలకు ఎటువంటి మేలు జరగలేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో పెత్తందారీ మనస్తత్వం కలిగిన వైసీపీని ఓడించి సామాజిక న్యాయం పాటించే టీడీపీని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్ పంతం నానాజీ కుమారుడు పంతం సందీప్ మాట్లాడుతూ జగన్ పాలనలో బీసీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారని, అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తున్న టీడీపీ, జనసేనలను గెలిపించాలని కోరారు. తర్వాత టీడీపీ నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, వాసిరెడ్డి ఏసుదాసు, కటకంశెట్టి ప్రభాకర్ (బాబి), మట్టా ప్రకాష్ గౌడ్, జనసేన నాయకులు బండారు మురళీ, కర్రెడ్ల గోవింద్ తదితరులు ప్రసంగిస్తూ రాష్ట్రంలో బీసీలకు సీఎం జగన్ చేసిందేమీ లేదని విమర్శించారు. సీఎం జగన్ అధికారం చేపట్టాక రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా చేపట్టావా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ఒక్క కార్పొరేషనకైనా రూపాయి నిధులు విడుదల చేశారా అని అన్నారు. బీసీలంటే బ్యాక్‌బోన అంటూ నినాదాలు ఇవ్వడం కాదని, బీసీల అభ్యున్నతికి ఏమి చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల సిద్ధం.. సిద్ధం అంటున్నారే.. దేనికి సిద్ధమని నిలదీశారు. మహిళలు తాళిబొట్లు తెంచడానికి, రైతుల ఊసురు తీయడానికా, పేదల పొట్ట కొట్టడానికా.. దేనికి సిద్ధమని దుయ్యబట్టారు. టీడీపీ పాలనలో బీసీల అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, ఇందుకు రూ.కోట్లు నిధులు వెచ్చించారని గుర్తు చేశారు. టీడీపీతోనే బీసీలకు గౌరవం లభించిందని పేర్కొన్నారు. తొలుత వారు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ నులుకుర్తి వీరన్న, మాజీ ఎంపీటీసీ పలివెల జానకీరామయ్య, కరప మండల టీడీపీ అధ్యక్షులు దేవు వెంకన్న, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాటికాయలు వీరబాబు టీడీపీ నాయకులు సర్వశుద్ధి ఏడుకొండలు, కాకరపల్లి చలపతిరావు, కొండా వినాయక్, ఎజ్జల బాబ్జి, బొంతు నాగేశ్వరరావు, ములసా బాబురావు, తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధికి చిరునామా జగనన్న పాలన : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

- **వెన్నవాడకు సంక్షేమాభివృద్ధికి రూ.7.09 కోట్లు**
- **రోడ్లు, సైడ్ డ్రైన్లు, శాశ్వత భవనాల నిర్మాణాల ద్వారా రూ.399.2 లక్షలు**
- **రెవెన్యూ సమస్యల పరిష్కారంతో 185 మంది రైతులకు లబ్ది**
- **అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి**
- **వెన్నవాడలో విజయీభవ యాత్ర**

**ఆత్మకూరు నియోజకవర్గం, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన అభివృద్ధికి చిరునామాగా నిలిచిందని, ఐదేళ్ల జగనన్న పాలనలో ప్రతి గ్రామాభివృద్ధిల్లో మార్పు జరిగిందని, సంక్షేమాభివృద్ధి మరింతగా కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం వెన్నవాడ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామనికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రతి ఒక్కరిని ముఖ్యమంత్రి జగనన్న పాలన గురించి అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ సారధిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారి నుంచి వెన్నవాడ వరకు రూ.2.91 కోట్లతో నిర్మించిన రోడ్డు ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామంలో నూతనంగా రూ.35లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రం, రూ.20.80 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న విలేజ్ హెల్త్ క్లీనిక్, రూ.17.67 లక్షలతో ని మిల్క్ చిల్లింగ్ సెంటర్ తో పాటు రూ.13 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైన్ల నిర్మాణాలు పూర్తి కావడంతో వాటిని ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరి సంక్షేమాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమించారని, ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం తపించే సంక్షేమ పథకాలను అందచేశారని, ఒక్క వెన్నవాడ గ్రామంలోనే సంక్షేమాభివృద్ధి పనుల కింద రూ.7.09కోట్ల నిధులను అందచేయడం జరిగిందని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిని కళ్లారా చూసిన ప్రజలే జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన సంస్కరణలతో పాటు జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశాల కారణంగా వెన్నవాడ గ్రామోం 185 మంది రైతులకు మేలు జరిగిందన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర భవిష్యత్తు అని జగనన్న నమ్మిన సిద్ధాంతంతో చుక్కల భూముల సమస్యలు పరిష్కారం కావడంతో 52 మంది రైతులకు 112.5 ఎకరాలు, సర్వీస్ ఇనాం ద్వారా 46 మంది రైతులకు 36 ఎకరాలు, సాదాబైనామా 43 మంది రైతులకు 12 ఎకరాలు, 45 మంది రైతులకు నోషనల్ ఖాతాల సమస్యలు పరిష్కారం కావడంతో 23.4 ఎకరాల్లో రైతుల సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. జలకళ పథకం ద్వారా 42 బోర్లు ఏర్పాటుకు రూ.17లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వెన్నవాడ గ్రామంలో రూ.15.22 లక్షల అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగిందని, ఎన్ఆర్ జీయస్ ద్వారా 2.05 లక్షల అభివృద్ధి పనులను నిర్వహించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతాడని జగనన్న నమ్మి గత ఎన్నికల్లో ప్రజలందరి ఆశీర్వాదంతో 151 స్థానాలను అందించారని, ఇచ్చిన హామిలను, చెప్పిన మాటలకు కట్టుబడి ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందించిన జగనన్నకు ఈ సారి 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి బహుమతిగా అందచేయాలని కోరారు.



# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- **స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా చైతన్యం కల్పించాలి**
- **ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలి**
- **ఎన్నికల రిటర్నింగ్ అధికారి,ఆర్డీఓ కిరణ్ కుమార్**

**గూడూరు, ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**




ఎన్నికల విధులు నిర్వహించడానికి నియమించబడ్డ సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం కిరణ్ కుమార్ హెచ్చరించారు. నియోజకవర్గంలోని క్లస్టర్ ఆఫీసర్లు, ఎన్నికల అధికారులతో ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.కిరణ్ కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ నియోజకవర్గంలోని 294 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి గూడూరు అర్బన్ లో - 3,రూరల్ పరిధిలోని -8,చిల్లకూరు -5,కోట - 5, వాకాడు -5, చిట్టమూరు -7 చొప్పున క్లస్టర్స్ గా విభజించామన్నారు.ఒక్కొక్క క్లస్టర్ ఆఫీసర్ కనీసం 10 నుండి 13 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా జరిపించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.నియోజకవర్గ కేంద్రానికి దూరంగా ఉన్న మండలాల అధికారులు ఓటింగ్ సమయంలో ఎలాంటి ఒడిదొడుకులు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఎన్నికల క్లస్టర్ ఆఫీసర్లగా నియమించబడ్డ సిబ్బంది ఎన్నికల సమీక్ష సమావేశాలకు హాజరు కావడానికి ముందుగా తమ శాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందించి హాజరు కావాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# నివేశ స్థలాలును మంజూరు చేసి ఆదుకోండయ్యా

- తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసిన గూడలి ఉప సర్పంచ్ పల్లెమల్లు విజయసారధి రెడ్డి

**కోట, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**



అర్హులైనటువంటి ఎస్సీ,ఎస్టీ బీసీ లకు నివేశ స్థలాలను మంజూరు చేసి ఆదుకోవాలని తాహాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని కోట స్థానిక తాహాసిల్దార్ కార్యాలయంలో గూడలి ఉపసర్పంచ్ పల్లె మల్లు.విజయ సారధి రెడ్డి తహసీల్దార్ డి.నాగరాజ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం పల్లెమల్లు.విజయ సారధి రెడ్డి తాహాసిల్దార్ తో మాట్లాడుతూ గతంలో 400 సర్వే నంబర్లు 82 మందికి నివేశ స్థలాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గూడలి గ్రామపంచాయతీ పరిధిలోని కొండమిట్ట ప్రాంతంలో సర్వే నంబర్ 399 లో 5.17 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని గుర్తు చేశారు. ఈ భూమిని సర్వే చేసి అర్హులైనటువంటి ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ప్రభుత్వ నిబంధనలను బట్టి సకాలంలో సర్వే చేసి స్థలాలను కేటాయించాలని తాహాసిల్దార్ నాగరాజు రావు ను కోరారు. గతంలో ఇచ్చినటువంటి పట్టాలను పరిశీలించి వాటి ఆధారంగా సర్వే చేసి అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## యువత ఓటు హక్కు వినియోగించుకుని బిజెపికి కేంద్రంలో మరోకసారి, ఆంధ్రాలో ఒకసారి అవకాశం ఇవ్వండి

- బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరి మనోజ్ కుమార్



**గూడూరు, ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పరమేశ్వరి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీ , బీజేవైఎం తిరుపతి జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగించడం మరియు కేంద్ర ప్రభుత్వం బిజెపి చేసినటువంటి పథకాలను గూర్చి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక గూడూరు రెండో పట్టణం పరిధిలోని విద్యాలయ కళాశాలలో డిగ్రీ విద్యార్థులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా విచ్చేసినటువంటి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క యువత ఓటు హక్కును వినియోగించుకొని కేంద్రంలో బిజెపికి మరోసారి ఆంధ్ర రాష్ట్రంలో ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు ఈ సందర్భంగా బిజెపి ప్రవేశపెట్టినటువంటి పథకాల గూర్చి అదేవిధంగా అయోధ్య రామ మందిరం నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, త్రిపుల్ తలాక్, కరోనా సమయంలో ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ అందించడం, జి20 అనేక నూతన అధ్యయనానికి బిజెపి చేసినటువంటి కార్యక్రమాలను వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేవైఎం నాయకులు శంకర్ చైతన్య, ప్రదీప్ ,నవీన్ ,కిరణ్ ,రోషన్ సాయి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

- వైసిపి సీనియర్ నాయకులు శ్రీరామ్ గురుస్వామి, ఉలవకాయల ప్రసాద్ ఆధ్వర్యంలో..



**కోట, ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

కోట మండలం కేశవరం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేయడం జరిగింది. ఈ హెల్త్ క్యాంపులో సుమారు 211 మంది రోగులు హాజరై వివిధ రకాల రోగాలుకు రక్త పరీక్షలు,కంటి పరీక్షలు చేయించుకొని, డాక్టర్లు అందజేసిన మందులను తీసుకోవడం జరిగింది. అనంతరం శ్రీరామ్ గురుస్వామి, ఉలవకాయల ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రజల ముంగిటకు,పల్లెల ముంగటకుపెద్ద డాక్టర్లను తీసుకొని వచ్చి పేదలకు మెరుగైన వైద్యం అందించాలినీ, పేదలకు వైద్యభారం కాకూడదని భావించిన ఏకైక నాయకులు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్ళు జీవించాలని, ఇలాంటి ముఖ్యమంత్రిని మరలా గెలిపించుకొంటామ ని అన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయ కన్వీనర్లు శ్రీరామ్ గురుస్వామి,మాజీ చిట్టేడు సొసైటీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్ హాజరయ్యారు. జగనన్న ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అనీ, అనునిత్యం పేదల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ముందంజలో ఉందన్నారు. అదేవిధంగా జగనన్నను పేదలూ, మహిళలూ,యువకులూ, వృద్దులు 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అందరూ ఆదరించాలనీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాసులు,డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ రాధ డాక్టర్ నాగరాజు,డాక్టర్ వెంకటరమణయ్య,డాక్టర్ లక్ష్మమ్మ, డాక్టర్ పెంచలయ్య,కేశవరం పంచాయతీ కార్యదర్శి లోహిత్ కుమార్,మద్దాలి పంచాయతీ కార్యదర్శి సురేష్,ఏఎన్ ఎమ్ మణెమ్మ,కోట,చిట్టేడు హెల్త్ సెంటర్ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరం సచివాలయ కన్వీనర్లు శ్రీరామ్ గురుస్వామి,ఉలవకాయల ప్రసాద్,వైసీపీ నాయకులు ముమ్మడి సుబ్బయ్య,విగ్రహాల రఘురామయ్య,గ్రామ వాలంటీర్లు, గృహసారధులు,వైసీపీ %శ్రీ%కేశవరం %ఉ% మద్దాలి పంచాయతీల ప్రజలులి పాల్గొన్నారు.

## బిఎల్ఓలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

- బి.ఎల్.ఓలతో సమీక్ష సమావేశంలో తహసీల్దార్ నాగరాజు రావు



**కోట, ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికలును సంసిద్ధం చేయడానికి మండల పరిధిలోని బిఎల్వోలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోట తాహాసిల్దార్ డి.నాగరాజ రావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కాన్ఫరెన్స్ హాల్ నందు బి ఎల్ వో ల తో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో వసతులు సక్రమంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని బి ఎల్ ఓ లకు సూచనలు, సలహాలను అందజేశారు. ఎన్నికల కార్యక్రమాన్ని సంసిద్ధం చేయడానికి మండలంలో 4 మంది కస్టర్లను పై అధికారులు నిర్ణయించడం జరిగిందన్నారు. ఆయా క్లస్టర్లు బిఎల్వోలతో అందుబాటులో ఉండి పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని బిఎల్ఓ లకు తాహాసిల్దార్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రశాంత్,పోలింగ్ ఎన్నికల క్లస్టర్లు షేక్ నయంమ్,సిడిపిఓ ముని కుమారి,పంచాయతీ రాజ్ కిరణ్,వాకాడు వ్యవసాయ అధికారిని దీప,వీఆర్వో, వీఆర్ఏ,బిఎల్వోలు పాల్గొన్నారు.

## నులుపురుగులు విద్యార్థులపై ప్రభావం



**బాలాయపల్లి, ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

నులుపురుగులు విద్యార్థులపై ప్రభావం చూపి చదువుపై ఆసక్తి చూపలేకుండ పోతున్నారని సిడిపీఓ సంషాద్ బేగం పేర్కొన్నారు. శుక్రవారం అంగన్వాడీ సూపర్ వైజర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశా లలు,కళాశాలలో 1 నుంచి 19 ఏళ్ల లోపు విద్యార్థులకు అల్బెండ్‌జోల్ మాత్రలు మింగించే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ. నులి పురుగులనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జివులు ఈ వ్యాధి కారకాన్ని అస్కారియాసిస్ అంటారు, ఇవి పేగుల్లో నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవుల ఇవి నెలల్లో గుడ్లు, లార్వాలుగా వృద్ధి చెందుతాయి. వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపు నొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతాయి. నులిపురు గుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ, పోష కాల గ్రాహ్యత ను మెరుగుపర్చే ప్రయోజనాలు కలుగజేస్తుంది. ప్రధానంగా అపరిశుభ్రత వల్ల నులి పురుగులు వ్యాపిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా, సుమారు 0.8 నుండి 1.2 బిలియన్ ప్రజలు అస్కారియాసిస్‌తో బాధపడుతున్నారని తెలిపారు.

## ధనియాల ప్రయోజనాలు..

ప్రతి ఒక్కరి వంటగదిలో ధనియాలు తప్పనిసరిగా ఉంటాయి. ముఖ్యంగా భారతీయులు వంటకాలలో ఈ ధనియాలను ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. ధనియాలతో కొత్తిమీర వస్తుంది అన్న విషయం మనందరికీ తెలిసిందే. కేవలం కూరల్లో మాత్రమే కాకుండా ధనియాలను సుగంధ ద్రవ్యాల్లో కూడా ఉపయోగిస్తారు. అలాగే ఆహారాన్ని కొత్తిమీర ఆకులతో ఆహారాన్ని అలంకరిస్తారు. ధనియాలు మంచి కమ్మటి వాసనను కలిగి ఉంటాయి. కూరకు రుచిని కూడా పెంచుతాయి. వీటి వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ముఖ్యంగా ధనియాల నీరు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ధనియాలను నీటిలో నానబెట్టి నీటిని తాగడం వల్ల శరీరంలోని అనేక సమస్యలను నివారించవచ్చు. ఇందుకోసం వీటిని 4 స్పూన్లు రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే ఆరోగ్యానికి ఎంతో మంచిది. వీటి గింజల్లో గింజల్లో ఉండే అధిక స్థాయిలో యాంటీ ఆక్సిడెంట్లు కళ్లలో దురద, మంట, ఎర్రబడడం వంటి వాటికి బాగా ఉపయోగపడతాయి. ధనియాలు నానబెట్టిన నీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి మధుమేహం ఉన్నవారు రోజూ ఈ నీటిని తాగవచ్చు. ధనియాలను రాత్రి పడుకునే ముందు చల్లటి నీళ్లలో నానబెట్టి, ఉదయం ఆ నీటిని కళ్లపై చల్లుకుని కడుక్కోవాలి. ఈ నీరు కళ్లకు ఎంతో మేలు చేస్తుంది. ఇలా రోజూ చేస్తే కంటి ఇన్ఫెక్షన్ దరిచేరదు. బహిష్టు సమస్యలు 6 గ్రాముల ధనియాల గింజలను 500 మి.లీ నీటిలో మరిగించి 1 టేబుల్ స్పూన్ తేనె వేసి వేడిగా తాగాలి. ఇది శరీరంలోని ఈస్ట్రోజెన్ హార్మోన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. రుతు చక్రం మెరుగ్గా ఉండటానికి సహాయపడుతుంది. కొంతమంది మహిళలు ఎముకల సమస్యలతో బాధపడుతుంటారు. ఇటువంటి వారు కూడా వారానికి రెండు సార్లు ఈ నీటిని తాగడం వల్ల మంచి ఫలితాలు కలగడంతో పాటు ఆ సమస్యల నుంచి బయటపడవచ్చు.

## గూడూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో గర్భిణీ స్త్రీలకు ఆహార పోషణ అందజేత



**గూడూరు రూరల్, ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

9సంవత్సరాలుగా నిర్విరామంగా నిర్వహిస్తున్న ఆహార పంపిణీ కార్యక్రమం పేదవారికి సాయం చేయడమే నా లక్ష్యంమంటున్న జెవివి అధ్యక్షుడు వేగూరి రాజేంద్రప్రసాద్ గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి గూడూరు నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టమోటా మర్చంట్ సెల్వం దాతృత్వంలొ గర్భిణీ స్త్రీలకు వెజిటబుల్ రైస్, గుడ్డు, అరటిపండ్లు లను ముఖ్య అతిథులు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా మరియు డాక్టర్ రాజా గారి ద్వారా పంపిణి చేయడమైనది.. ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ షరీనా మాట్లాడుతూ జే.వి.వి.వారు ప్రజలను మూఢనమ్మకాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మంచి సమాజం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమాలు పది సంవత్సరాలుగా నిరుపేదలకు అవసరమైన సేవా కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని అందుకు జే.వి.వి. సభ్యులందరినీ అభినందిస్తున్నాను మరియు ఈరోజు దాతగా వ్యవహరించిన సెల్వంకు అభినందనలు తెలిపారు...ఈ కార్యక్రమంలో జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారాయణ, రామమోహన్, పురుషోత్తమ రావు, నాగరాజు, ప్రభాకర్, గుర్రం విజయ్ బాబు, కటకం శ్రీను, జగదీష్, ఇబ్రహీం, ఆనంద్, సుబ్బారావు, పసల వెంకటేశ్వర్లు, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలించిన తహసీల్దారు



**బాలాయపల్లి, ఫిబ్రవరి9(శ్రీచక్ర) :**

మండలంలోని నిడిగల్లు, పిల్లలు, గొల్లపల్లి, కొత్త పాళెం,అలిమిలి,మన్నూరు,పల్లి గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను స్థానిక తహసీల్దార్ పుల్లారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 75 పోలింగ్ కేంద్రాలు ఉండయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని వస్తువులు ఉండేలా ప్రత్యేకమైన చర్యలు చేపడం జరుగుతుందన్నారు. కాకుండా పోలింగ్ కేంద్రం గ్రామానికి ఎంత దూరం ఉన్నదో దాని వివరాలు కూడా సేకరించడం జరుగు తుందని చెప్పారు. అంతేకాకుండా పోలింగ్ కేం ద్రాల్లో పోలీసులు నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆయన వెంట విఅర్ఓ శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
ప్రకాశం

# ప్రభుత్వ సేవలు ప్రతి ఒక్కరికి అందాలి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**చీరాల, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**

బాపట్ల జిల్లాలోని 70 గ్రామాలలో గ్రామదర్శిని కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.చీరాల వాడరేవు గ్రామంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు.ఆ గ్రామంలో అంగన్వాడి కేంద్రం,ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల,వై.ఎస్.ఆర్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం,రైతు భరోసా కేంద్రం,జగనన్న కాలని,గ్రామ సచివాలయాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలో విధులు నిర్వహించే అధికారులు,ఇతర సిబ్బంది సామాజిక స్పృహతో పనిచేయాలని అన్నారు. అట్టడుగు వర్గాలకు సైతం ప్రభుత్వ సేవలు అందించే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులందరిపై ఉందన్నారు.విద్యా,వైద్యం, స్థిరనివాసం,తాగునీరు వంటి అవసరాలు ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా చూడాలన్నారు. వాడరేవు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ నిర్మిస్తున్న పది అదనపు తరగతి గదులు,నిధులు లేక అర్ధాంతరంగా నిలిచిన భవన నిర్మాణాలను ఆయన పరిశీలించారు.814 మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తుండడంపై ఆరా తీశారు. తరగతి గదులు,డిజిటల్ తరగతులు,మరుగుదొడ్లు, కంప్యూటర్ శిక్షణ,నిత్యాసర సరుకుల నిల్వలను ఆయన పరిశీలించారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.రక్తహీనత నివారణ, నులిపురుగులు లేకుండా జీర్ణాశయం ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.చేతులు శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.యూనిఫామ్, పుస్తకాలు,నోట్ బుక్స్,షూలు పంపిణీపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వంటగది లేకపోవడం,ఏజెన్సీ నిర్వాహకులు బయట నుంచి తెచ్చి పెట్టడంపై అసహనం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు శుభ్రతగా లేకపోవడంతో ప్రధానోపాధ్యాయురాలికి మెమో ఇవ్వాలని ఎంఈఓ ను ఆదేశించారు.చిన్నారులకు నాణ్యమైన భోజనం తయారుచేసి వడ్డించాలని కలెక్టర్ రంజిత్ బాషా చెప్పారు.అంగన్ వాడి కేంద్రంలో ఏడాదిన్నరగా కార్యకర్త లేకపోవడంపై అసహన వ్యక్తం చేశారు.ఎప్పటికప్పుడు చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలన్నారు.గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, ఏఎన్ఎం లు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం పక్కాగా అమలు చేయాలన్నారు.నూతన భవనాన్ని త్వరగా నిర్మించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ అన్ని సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. సచివాలయం ద్వారా అన్ని సేవలు ప్రజలకు చేరాలన్నారు.కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేయకుండా సచివాలయంలో ఉంచడంపై కలెక్టర్ ఆరా తీశారు. సంబంధిత వి ఆర్ ఓ కు ఛార్జ్ మెమో ఇవ్వాలని ఆదేశించారు. ముగ్గురు సచివాలయ సిబ్బంది సెలవులో ఉండడంపై అసహన వ్యక్తం చేశారు.సచివాలయాల సిబ్బందికి సెలవులు రద్దు చేయాలన్నారు.విధుల నిర్లిప్తతపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి అయ్యేలా లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు.నిర్మాణం చేస్తున్న వారికి బిల్లులు ఆపకుండా తక్షణమే చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డిఓ సూర్యనారాయణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్ సైదు బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య టీడీపీ నాయకులు.



**పామూరు, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**

పామూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఎం సైదు బాబును స్థానిక పోలీస్ స్టేషన్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పూలదండలతో శాలువాలతో ఘనంగా సన్మానించిన పామూరు పట్టణ ఆర్యవైశ్య టిడిపి నాయకులు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ దానధర్మాల్లో ,ప్రజాసేవలో ముందుండే ఆర్యవైశ్యులకు పోలీస్ వ్యవస్థ అండగా ఉండాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు, టిడిపి ఫోర్ మెన్ కమిటీ సభ్యులు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ పామూరు మండల అధ్యక్షులు పందిటి హరీష్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మెంటా నరసింహారావు, పెసల నరసింహారావు, సోమిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మొగుల్లూరు మధు, బి సత్యనారాయణ పలువురు ఆర్యవైశ్య మిత్రులు పాల్గొన్నారు.

## దద్దాల అభ్యర్థి కాదు అనుటలో ఆంతర్యం ఏమిటి....?

- ముందు ముందు అభ్యర్థి మారే అవకాశం ఉందా....?
- వారం రోజుల్లో శుభవార్త వింటారు అంటున్న కదిరి...?
- కదిరి మాటల్లో ఆంతర్యం ఏమిటి...?



**పామూరు, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**

కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు తన స్వగ్రామమైన శీలంవారిపల్లి లో దద్దాల నారాయణ యాదవ్ ఇన్చార్జి మాత్రమే అభ్యర్థి కావచ్చు కాకపోవచ్చు అని నర్మగర్భంగా మాట్లాడిన విధానాన్ని పట్టి చూస్తే ముందు రోజుల్లో కనిగిరి అభ్యర్థి మారే అవకాశాలు మెండుగా ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. మరి కొంతమంది కదిరి బాబురావుకు అధిష్టానం ఏమైనా హామీ ఇచ్చిందా అన్న కోణంలో కూడా నియోజకవర్గంలో విస్తృతంగా చర్చలు కొనసాగుతున్నవి. ఏది ఏమైనా వైసీపీ అధిష్టానం వేగంగా నిర్ణయం తీసుకొని ప్రజల్లోకి బలంగా వెళితేనే ఫలితాలు అనుకూలంగా ఉంటాయి , కానీ ఈ విధంగా రోజుకొక అభ్యర్థిత్వాన్ని తెరపైకి తెస్తూ కేడర్ ను గందరగోళానికి గురి చేస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొంత వైసీపీ కేడర్ టిడిపి వైపు మొగ్గినట్లు వైసీపీ నేతలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా 50వేల పైచిలుకు ఓట్లు ఉండే పామూరు మండలంలో ఈదపా ఎన్నికల్లో జనసేన ఆధిపత్యం స్పష్టంగా కనిపించబోతుంది. ముఖ్యంగా కాపు సామాజిక వర్గం నేతలు, ప్రజలు రానున్న ఎన్నికల్లో జనసేన పంచకు చేరడం ఖాయం అయినట్లు సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నవి. పామూరు మండలంలో ముందు ముందు రాజకీయాలు ఎలా ఉండబోతున్నాయో ఆసక్తికరంగా మారాయి.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేయడమే జగనన్న లక్ష్యం

**ఈఓపిఆర్డి కేఎల్ శ్రీనివాసరావు**

**పామూరు, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**



రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్యపరంగా సంక్షేమం పరంగా అండగా నిలవడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఈవో పి ఆర్ డి కేఎల్ శ్రీనివాసరావు అన్నారు. సచివాలయం 2 పరిధిలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమంలో భాగంగా స్థానిక సచివాలయంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో ప్రభుత్వ వైద్యులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు, ఈ ఓ పి ఆర్ డి లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద కుటుంబాల ఆరోగ్యమే లక్ష్యంగా, ముఖ్యంగా సాగుతున్నారని వారన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య పరీక్షలు, మందులు ఉచితంగా అందివ్వడం తో పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక వెసులుబాటు జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవళి ప్రియాంక, డాక్టర్ బి శ్రీహర్ష, డాక్టర్ కోటపాటి ప్రవీణ, హెచ్ ఈ ఓ లు బ్రహ్మానందం, పెరుగు శ్రీధర్, సిహెచ్ఓ అనూష, డీఈఓ రాజమోహన్, జాజం సురేష్, ఏఎన్ఎంలు సునీత, మౌనిక, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా భావంతో జీవించాలి : జర్నలిస్ట్ మేరీ కుమారి

**చీరాల, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**



అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ సమాజ సేవ ఆధ్వర్యంలో చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సూపరిండెంట్ సుభాషిని అధ్యక్షతన %ు%5 మీడియా ప్రతినిధి మేరీకుమారి శుక్రవారం ఏరియా హాస్పిటల్ లో ఉన్న పేద గర్భిణీ స్త్రీలు మరియు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చీరాల ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ సుభాషిని మాట్లాడుతూ... హాస్పిటల్లో వైద్యం అందించుకుంటున్న పేషంట్లకు మరియు గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ హాస్పిటల్ కి వచ్చే వారందరూ పేద ప్రజలే,వారి శక్తి కొద్దీ వాళ్లు తెచ్చుకున్న కూడా మన లాంటివాళ్ళు పండ్లు,కాయలు సహాయం చేయడం ద్వారా వాళ్లకి ఆరోగ్యపరంగాచాలా ధైర్యాన్నిస్తుందని అన్నారు. అంతేకాక చాలామంది ఆర్గనైజేషన్స్ చీరాలలో మా హాస్పిటల్ లోని రోగులకు సపోర్ట్ చేస్తున్నారని అన్నారు.ఈరోజు సమాజ సేవలో మాకు కొత్తగా %ు%5 మీడియా ప్రతినిధి మేరీకుమారి పేదలకు సహాయం చేయడంలో ముందుకు వచ్చారని అన్నారు.ఈ కార్యక్రమమే కాకుండా ఇంకా ముందు ముందు రోగులకు చేయూతనిస్తామని తెలిపా రన్నారు.దీనికి మా హాస్పిటల్ తరఫున మా యొక్క సహకారం ఎల్లప్పుడు మీకు ఉంటుందని తెలియజేశారు.వాళ్ల కోసం మేము తోడు ఉంటాం,మా పేషెంట్స్ కోసం వాళ్లు తోడు ఉంటారని అన్నారు. మాకు వచ్చే సంపాదనలోనే సగం పేదలకు సహాయం చేయటం మా ఉద్దేశం అని తెలిపారన్నారు. అనంతరం ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో %ు%5 మీడియా ప్రతినిధి కుమారి,కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు పేర్లి బుజ్జి రాజు,మహేష్,శిరీష మరియు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో తృతీయ బహుమతులు పొందిన పామూరు శ్రీ చైతన్య విద్యార్థులు

**పామూరు, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**




నాసా కు చెందిన నేషనల్ సొసైటీ వారు నిర్వహించిన (ఎన్ ఎస్ ఎస్) లీవ్ ఇన్ ఏ హెల్ది స్పేస్ పోటీల్లో పామూరు శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఇద్దరు విద్యార్థులు తృతీయ బహుమతులు సాధించారు. ప్రపంచ వ్యాప్తంగా 12-18 ఏళ్ల వయసుగల విద్యార్థులకు స్పేస్ సెటిల్మెంట్ లో అగ్రికల్చర్ మ్యాడ్యూల్ డిజైన్ పై ఈ పోటీలు జరుపుతారు. దీనికి సంబంధించిన ఫలితాలను ఎన్ఎస్ఎస్ ఇటీవల ప్రకటించింది. ఫలితాల్లో పామూరు శ్రీ చైతన్య విద్యార్థులు ఇరువురికి తృతీయ బహుమతులు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏజీఎం అంజయ్య, ఆర్ఐ అనిల్, ప్రిన్సిపల్ జిలాని భాష, కోఆర్డినేటర్ మల్లికార్జున, డీన్ నాగిశెట్టి కిషోర్ లు బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏజిఎం అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు బట్టీపట్టే విధానానికి స్వస్తి పలికి ప్రాక్టికల్ ఓరియెంటెడ్ బోధన చేయడంతో శ్రీ చైతన్య విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను బోధన మరియు బోధనేతర సిబ్బందిని వారు అభినందించారు.

## పేద ప్రజలపక్షపాతి జగన్మోహన్ రెడ్డి



**చీరాల, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**

వేటపాలెం మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయం నందు వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీరాల నియోజకవర్గం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి,కరణం వెంకటేష్ బాబు లు 8,35,36,808 రూపాయల చెక్కు ను మహిళలకు అందించారు.ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ...ఆసరా నాలుగో విడత లో భాగంగా వేటపాలెం మండల పరిధిలోని 1335 స్వయం సహాయక సంఘాలకు 8 కోట్ల 35 లక్షల 36వేల ఎనిమిది వందల ఎనిమిది రూపాయలు జమ చేయడం జరిగిందని అన్నారు గతంలో డ్వాక్రా మహిళలు బ్యాంకులకు అప్పులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ రుణమాఫీ చేస్తానని చెప్పి వైయస్సార్ ఆసరా ద్వారా రుణ మాఫీ చేశారన్నారు.99 శాతం ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది అని అన్నారు.వైయస్సార్ ఆసరా పథకం ద్వారా నాలుగు విడతలుగా రుణమాఫీ చేశారని అన్నారు.మహిళలకు ప్రత్యేక సాధికారత, మహిళలకు చట్టసభల్లో కానీ మహిళలు తలెత్తుకొని తిరిగేలాగా ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు. 45 సంవత్సరాలు నిండిన కాపు మహిళలకు చేయూత ద్వారా వారిని కూడా ఆదుకున్నారని అన్నారు.మహిళలకు 50% చట్టసభల్లో అవకాశం కల్పించారని అన్నారు.పేదల పక్షపాతి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని అన్నారు.రాబోయే ఎన్నికల్లో మరల జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, లేళ్ళ శ్రీధర్,కందేటి రమణ, దంతం వెంకట సుబ్బారావు,పులి వెంకటేశ్వర్లు,నల్లబోతుల రాజ్ కుమార్,పల్లపోల్లు శ్రీనివాసరావు, కట్టా గంగయ్య, ఆవుల అశోక్, బండి కళ్ళ నరేష్,షేక్ ఖాదర్, సజ్జా చంద్ర సాదు రాఘవ, దంతం హనుమంతు, ఎపిఎమ్ శ్రీనివాసరావు, వి ఓల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించిన సబ్ ఇన్స్పెక్టర్ సైదు బాబు

**పామూరు, ఫిబ్రవరి 9 (శ్రీచక్ర) :**




పామూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ఎం సైదుబాబు పట్టణంలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల యజమానులు బోర్డులు రోడ్డుపై అడ్డంగా ఉంచడం వల్ల ద్విచక్ర వాహనదారులకు , పాదచారులకు ఆటంకం కలుగుతుందని ఆయన అన్నారు. బోర్డులు రోడ్డుపైకి రాకుండా షాప్ యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రోడ్లపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఆపుతున్నందువల్ల ట్రాఫిక్ సమస్య ఇంకా జటిలం అవుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ట్రాఫిక్ కు ఆటంకం కలిగించకుండా నడుచుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వాహనదారులు వాహనాల ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని హెల్మెట్ విధిగా ధరించి వాహనాలను నడపాలని ఆయన సూచించారు.